# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

ప్రత్యేక సంచిక



స్వర్గీయ
'సిరివెన్నెల' సీతారామశాస్త్రి గారి
జ్ఞాపకార్థం

**Telugu Jyothi**

A Literary Magazine from
**Telugu Fine Arts Society**






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
ntheivakuma@ft.newyorklife.com

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

DIVERSITY JOURNAL 2016 DIVERSITY LEADER AWARD | BEST PLACES TO WORK 2017 for LGBT Equality 100% CORPORATE EQUALITY INDEX | training TOP 125

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

NEW YORK LIFE


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
Happy New Year
2022
From
TFAS Executive Committee


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
భోగి మంటల వెలుగులు
రంగవల్లుల జిలుగులు
పంట సిరులు నిండిన లోగిళ్లు
సంక్రాంతి లక్ష్మికి స్వాగతాలు
మీ కుటుంబసభ్యులతో సంక్రాంతి వేడుకలు
ఆనందంగా జరుపుకోవాలని ఆశిస్తూ
Happy Makara Sankranti
From
TFAS Executive Committee
• Sreedevi Jagarlamudi • Bindu Yalamanchili • Jyothi Gandi • Anuradha Para
• Anuradha Dasari • Srinivas Cheruvu • Ravi Annadanam

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2020 - 2022



Sreedevi Jagarlamudi
President



Bindu Yalamanchili
Secretary



Jyothi Gandi
Treasurer



Anu Para
Cultural Chair



Anuradha Dasari
IT Chair



Srinivas Cheruvu
Vice President / Membership Services



Ravi Annadanam
Community Chair

## Advisory Board



Dr Hari Eppanapally
Member



Ram Kolluri
Member



Radha Kasinadhuni
Member



Dr Satyaveni Rao
Member

## Telugu Jyothi



Utukuri Vignan Kumar
Editor

# Telugu Fine Arts Society
# తెలుగు కళా సమితి

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
http://www.tfas.net  P.O Box 278 Edison NJ 08818-0278



**Board of Trustees 2020-2022**

**President**
Sreedevi Jagarlamudi
*president@tfas.net*

**Vice President/ Membership Services**
Srinivas Cheruvu
*membership@tfas.net*

**Secretary**
Bindu Yalamanchili
*secretary@tfas.net*

**Treasurer**
Jyothi Gandi
*treasurer@tfas.net*

**Cultural Chair**
Anuradha Para
*events@tfas.net*

**IT Services**
Anuradha Dasari
*it@tfas.net*

**Community Services**
Ravi Annadanam
*community@tfas.net*

**Advisors**
Dr. Hari Eppanapally
Ram Kolluri
Radha Kasinadhuni
Dr. Satyaveni Rao

**Telugu Jyothi**
Vignan Kumar Utukuri
Editor


## అధ్యక్షురాలి కలం నండి



ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు...

తెలుగు కళా సమితి సభ్యులకు ఆత్మీయులకు మరియు శ్రేయోభిలాషులకు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

అలాగే మన భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

అవునండి మొత్తానికి 2022 సంవత్సరంలోకి అడుగు పెట్టాము.

ఇకపోతే మేము డిసెంబరు 4th, 2021 న Monroe మిడిల్ స్కూల్లో దీపావళి వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నాము. ఈ వేడుకలకు విచ్చేసి ఘన విజయం లో పాలుపంచుకున్న మీ అందరికీ మా అందరి తరపున ధన్యవాదములు. ఈ వేడుకకు ముందుకు వచ్చి సపోర్ట్ చేసిన దాతలకు , స్పాన్సర్స్ కు మా కమిటీ తరఫున మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ దీపావళి కార్యక్రమంలో దాదాపు 130 మంది కళాకారులు వివిధ రంగాల్లో పాలుపంచుకొని ప్రేక్షకులను అలరించారు.

ఈ Covid-19 మహమ్మారి మనల్ని ఎప్పుడు వదులు తుందో అర్థం కావడం లేదు. కొత్త కొత్త వేరియంట్స్ తో మనల్ని ఆందోళనకు గురిచేస్తుంది. అలాంటిదే Omicron అనే మరొక వేరియంట్ తో సంక్రాంతి సంబరాలు జరుపుకో లేకపోయాము. దానికి బదులుగా ఈ జనవరిలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే అంశంతో Health Webinar ను నిర్వహించాము. ఈ వెబినార్ లో హార్ట్ కి మరియు డయాబెటిక్ కి సంబంధించిన అంశాలను డాక్టర్లు చాలా చక్కగా విశ్లేషించారు.

అలాగే మీ అందరినీ మన TFAS యూట్యూబ్ ఛానల్ కు subscribe చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మన యూట్యూబ్ ఛానల్ లో ఇప్పటివరకు మన తెలుగు కళా సమితి నిర్వహించిన వర్చువల్ కార్యక్రమాలను చూడగలరు.

Please subscribe to our TFAS youtube channel called 'TFAS Media' by using the below link:
https://www.youtube.com/channel/UCkaznxGuQacYcUp0WAq7Jlg

సర్వేజనః సుఖినోభవంతు!!

మీ సేవలో

జాగర్లమూడి శ్రీదేవి

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షురాలి కలం నుండి | 6 |
| సంపాదకీయం | 9 |
| ప్రియ ధ్వని - దొండపాటి నాగజ్యోతిశేఖర్ | 11 |
| కనపడని పునాది - ఉప్పల పద్మ | 13 |
| శ్రాద్ధం - కుంతి | 14 |
| అంటరానివాడు - శింగరాజు శ్రీనివాసరావు | 17 |
| భయం...భయం...భయంరావ్ సింఘా - శింగరాజు శ్రీనివాసరావు | 18 |
| నివాళి - ఉప్పలూరి మధుపత్ర శైలజ | 19 |
| 2022 దీపావళి సంబరాలు | 24 |
| ఆపన్నహస్తం - రావుల కిరణ్మయి | 26 |
| COVID Vaccination Drive | 30 |
| సామూహిక మారణకాండ! - జడా సుబ్బా రావు | 31 |
| పుణ్యపురుషుడు - జొన్నలగడ్డ రామలక్ష్మి | 32 |
| నిదురించే తోటలోకి - డా. ఎమ్. సుగుణరావు | 36 |


**Opinions expressed in this volume are those of the authors and not of TFAS.**

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

New Jersey

# FREE VIRTUAL WEBINAR ON HEALTH

**Date:** Sunday, January 23rd, 2022 • **Time:** 3 - 4 PM

## Topic: Help your heart to stay strong and relaxed



**Madhavi Pamidi** MD
Cardiac Electrophysiologist
St. Barnabas Health care system

## Topic: Detection, Prevention and management of Diabetes



**Silpa Gadiraju** MD
Endocrinologist
Summit health care system
Morristown

**Moderator:** Satyaveni B Rao, MD, Asst. Chief, Radiology, East Orange VA Hospitals

**Register at www.tfasnj.org**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Jyothi Gandi | 732-208-9599 |
| | | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| | | Srinivas Cheruvu | 732-447-6686 | Ravi Annadanam | 917-355-5503 |

# సంపాదకీయం

గరికిపాటి వారికొచ్చిన పురస్కారం సంతోషం ఆట్టే నాళ్ళు నిలవలేదు దురదృష్ట వశాత్తు. దాదాపు ఆ మర్నాడే ఢిల్లీ లో ఒక అభాగ్య మహిళ మీద జఱిగిన అత్యాచార వార్త వచ్చింది (https://www.dailymail.co.uk/news/article-10453447/Mother-one-20-attacked-crowd-Delhi-India-gang-raped-tortured-Video.html ). నలభై ఏళ్ళ క్రితం మేము ఢిల్లీలో ఉండేటప్పుడు, ఏ రోజు పేపరు (it was much before the internet) తెరిచినా ఎక్కడో ఒక చోట కట్నం కోసం కోడల్ని తగల బెట్టారన్న వార్త లేని రోజు ఉండేది కాదు. మనది ఇదేమి దేశం, ఇదేమి సంస్కృతీ అని బాధ పడక తప్పేది కాదు. మా ఇంటి పక్కనే ఒకావిడ కోడల్ని కాల్చుకు తినేది, కట్నం ఇంకా తెమ్మని. కట్నం ఇంకా తెమ్మని ఒక చెంపా కొడుకు పుట్టాలని మఱొక చెంపా.  కొడుకు పుట్టకపోతే చూడు ఏంచేస్తానో అని ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరించేది. విని బాధ పడటం తప్ప ఏమీ చేయలేక పోయే వాళ్ళం. అప్పట్లోనే మేము ఆంధ్రా వచ్చేశాం, ఏమైందో తెలియదు.

ప్రస్తుత కాలంలో వరకట్న పిశాచి బాధ ఒక్కటీ కొంత తగ్గిందేమో, కానీ ఆ తృప్తి ఎన్నో నాళ్ళు దక్కటం లేదు. ఆడ దానికి అగచాట్లు ఇంకా కూడా అత్యధికంగా ఉన్నాయీ అని మళ్ళీ గుర్తుకి తెచ్చిందీ సంఘటన. కొందఱాడవాళ్ళే ముందుండి ఆవిడ్ణి బలాత్కారం చేయించారట. మహిళాలమీద అత్యాచారాలు లేని దేశం లేదు, మనని మనం నిందించుకోనక్కరలేదు అన్నది కొదఱి వాదం. నిజమే కావచ్చు. కానీ మఱొకటి కూడా పచ్చి నిజం. మన దేశంలో మహిళలని బాధించడంలో మొగవారే కాదు, మహిళలు కూడా ముందుంటారు. అత్త గార్లు, ఇరుగింటి వారు, పొరుగింటి వారు అందఱూనూ. పాత కాలలంలో మంచినీళ్ళ బావి దగ్గఱా, చెరువు దగ్గఱా జఱిగేది, ఇప్పుడు Internet chat rooms లోనూ Whatsapp message groups లోనూ జఱుగుతున్నాయి.


స్త్రీలని ఒక పక్క గౌరవిస్తూనే మఱో పక్క అగౌరవ పర్చడం మనకి అనాది నుండీ ఉన్నదేమోననిపిస్తుంది. ఉదాహరణలకోసం ఎంతో దూరం వెతకనక్కరలేదు. కృష్ణుడికి బాసటగా నిలిచిన సత్యభామ ఒక పక్క, విచారణ కూడా లేకుండా నిర్దాక్షిణ్యంగా అడవికి అంకితమైన సీత మఱొక పక్క. “యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా, యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియా” అన్న మనుస్మృతి కేవలం ఒక జపించే మంత్రం లాంటిదైంది తప్ప ఆచరించే సూత్రం కాలేదు.


## సంపాదక వర్గం

ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (సంపాదకులు),  ఉప్పల అనంత సుధాకర్, తాడేపల్లి కుమార్, తిప్పాభొట్ల రవిశంకర్, మధు రాచకుళ్ళ, తాతా వేంకట సత్య ప్రభాకర మూర్తి

## తెలుగు కళా సమితి ప్రతినిధులు

పారా అనురాధ



సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

మహారాజ పోషకులు శ్రీమతి కొల్లూరి గిరిజ, శ్రీ కొల్లూరి రామ్ గార్లు


TECH365

A Princeton IT Services' Company

https://tech365.io

VAJR JEWELS

# ప్రియ ధ్వని

## దొండపాటి నాగజ్యోతిశేఖర్

**(దీపావళి కథల పోటీలో తృతీయ బహుమతి గ్రహీత)**

చుట్టూ చీకటి. . . . అడుగులు తడబడుతున్నాయి. నునుపుగా ఉన్న బండల మీద నడుస్తూ నడుస్తూ ఉన్నట్లుండి కాలుజారి ఎక్కడో అగాధలోయల్లోకి జారిపోతున్నాను. ఊపిరి పిట్ట రెక్కలు టప టపా కొట్టుకుంటూ పైకెగిరిపోవాలని చూస్తున్నది. కళ్ళను చుట్టిన చీకటి మెదడుని కూడా చుట్టి జ్ఞాన ప్రపంచమంతా శూన్యం ఆవరించింది. గుండె రక్తాన్ని పంపు చేయడం మానేసి నీరుని చర్మం సందుల్లోంచి వెద జిమ్ముతున్నది. ప్రాణాలు ఆఖరి పాట ఆలపించాలనుకున్నా గొంతునెవరో నొక్కి పట్టి ఉంచి వెక్కిళ్ళు పెడుతున్నాయి. ఊపిరి తిత్తుల్లో మంట . . . ప్రాణ వాయువు అందని ఉక్కిరిబిక్కిరి. . . . శ్వాసలు శాశ్వత వీడ్కోలు పలుకుతున్నాయి. . . ఒక్కసారి ఒకే ఒక్కసారి గుండె గొంతుని చీల్చుకొని తనని పిలవాలి. . . . పెగలని గొంతులో స్వరపేటికల్ని కూడగట్టుకొని ఇదే ఆఖరి పిలుపు అన్నంత గట్టిగా పిలిచాను తన పేరుని.

ఆ లోయల్లో ప్రతిధ్వనించింది తన పేరు. చప్పున చెయ్యి అందించాడు. చటుక్కున ఆ చేయిని పట్టుకొని లోయ అంచుల్లోంచి పై పైకి వస్తూ. . . ఆయాసంతో. . . ఆనందంతో. . . . రొప్పుతున్న గుండెను తన బాహుబంధంలో సేద తీర్చాలని ఒక్క ఉదుటున పడ్డ చోట నుండి లేచాను.

దిగ్గున లేచిన నాకు కళ్ళ ముందు అస్సలేమీ కనబడడం లేదు. చుట్టూ అయోమయంగా చూసాను. ఎక్కడున్నాను. ఉన్న చోట నుండి అడుగు కింద పెట్ట బోయాను. టంగున కొట్టింది గడియారం వరుసగా 12 గంటలు. అప్పుడు. . . ఆ శబ్దాలకు ఇహ లోకంలోకి వచ్చాను. నేను ఉన్నది మా ఇంట్లో. . . కొండల్లో, లోయల్లో కాదు. మరేమిటి. . . ఇంత సేపు అది కలా. . . . వొళ్ళంతా ముచ్చెమటలు, గుండె వేగంగా కొట్టుకొంటుంది. మెల్లిగా లేచి ఫ్రిడ్జ్ లోంచి నీళ్లు తీసి తాగాను. అవును తను ఇందాక ఇందాకేగా పడుకుంది. అప్పుడే ఇంత నిద్రా. . . మెలకువ లాంటి కల. . . ! కలలో నేను తనని పిలుస్తూ. . . . చప్పున తాగుతున్న నీళ్ల సీసాను పక్కన పెట్టి గబ గబా. . . . తన గది దగ్గరకు నడిచాను. అర్ధరాత్రి నిశ్శబ్దం ఒడిలో నిద్రపోతున్నది. మెల్లిగా తన గది తలుపుల వద్దకు చేరి చెవి ఆనించాను. గది లోపలి నుండి బెడ్ లైట్ నీడ తలుపు కింది నుంచి నా పాదాలను తాకింది. . . . తను పలకరిస్తున్నట్టు! హాలంతా చీకటి. . . . చుట్టూ చీకటి. . . . అంతా మౌన తపస్సు చేస్తున్నారు. ఇప్పుడే ఇలాంటప్పుడే. . . . ఆ నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ నేను కోరుకునే శబ్దం నన్ను చేరాలి. ఆ అలికిడి వినకపోతే నా చెవులు గత కొన్ని రోజులుగా విశ్రాంతిగా ఉండలేక పోతున్నాయి. గుండె భయం గుప్పెట్లో నలుగుతున్నది. మనస్సు ముళ్ళ వనంలోకి తోసేయబడుతున్నది. నిద్ర నిలువునా ఉరేసుకుంటున్నది.

శ్రద్ధగా వింటున్న నా శ్రవణాలను పలకరిస్తూ. . . ఆ సడి . . . నేను వినాలనుకున్న ధ్వని నన్ను చేరింది. కాసేపలానే వింటూ ఉండిపోయాను. హమ్మయ్యా!

ఇప్పుడు గుండె బరువు దిగింది. మెల్లిగా నడిచి నా గదికి తిరిగి వచ్చాను.

ఒకప్పుడు ఈ శబ్దం వింటే నా చెవుల చెట్లపై చిరాకుపిట్టలు వాలేవి. నిద్ర తప్పిపోయిన పిల్లలా నా కళ్ళ చుట్టూ తిరుగుతుండేది! మెదడు మెలకువని కౌగలించుకోలేక వేసారిపోయేది. రాత్రిళ్ళు పొడవుగా మారి ఎంతకీ తరిగేవి కావు. ఒక్క కలా హాయిగా నా కనుపాప పరుపుపై పవళించేది కాదు. చెవుల్లో దూది తలుపులు మొలిచినా ఆ పౌనఃపున్యం కర్ణభేరిని ఛేదించుకొని మరీ మెదడులోకి చొరబడేది. తన కంటూ విశ్రాంతి ఘడియలు లేక విల విలలాడేది.

ఎన్నోసార్లు తనతో వాదనకు దిగేది. నిద్రలేని కన్నుల్లో కోపాన్ని నింపి అతనిని కాల్చేసేది. నేను భరించలేను అని చెవులు మూసుకొని మరీ అరిచేది.

"ఏం చెయ్యను చెప్పు బంగారం. దీనికో మందంటూ ఉంటే వాడే వాణ్ణి. మెలకువగా ఉన్నప్పుడు చేస్తే మానేసే వాణ్ని. అప్పటికీ అందరూ చెప్పిన చిట్కాలూ, అభ్యాసాలూ అన్నీ చేసాను. అదీ నీకు తెలుసు. నాకు తెలీకుండా. . . నిన్ను పెడుతున్న ఇబ్బంది నుండి నేనెలా నిన్ను విడిపించను. పోనీ వేరే గదిలో ఉంటాను అంటే వీలుకాదంటావు. ఇంకెలా. చెప్పు బంగారం ఈ "గురక" నిన్నంత బాధ పెడుతుందని నేనెంత బాధ పడుతున్నానో నీకు తెలుసా" అంటాడు ప్రేమగా. "ఇదే విదేశాలలో అయితే విడాకులు ఇస్తారట తెలుసా" అంటే. . . . "నాకు అంత అదృష్టం కూడానా" అని చిలిపిగా నవ్వే తనని ఇంకేమనను.

అవును. మీరు విన్నది నిజమే. ఈ ఉపోద్ఘాతమంతా మా శ్రీవారి "గురక" గూర్చే. ఎంత అలసిపోయినా త్వరగా నిద్ర పట్టని నాకు తన గురక పెద్ద సమస్యే. ఎక్కడ చూపించినా ఎవరూ శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు. నిద్రలేమితో నా కళ్ళు బరువెక్కినా. . . తన ప్రేమతో నా మనస్సు తేలికయ్యేది ప్రతిరోజూ.

ఇప్పుడు గత కొన్నిరోజులుగా నా కళ్ళు అసలు మూత పడడం లేదు. అలసటగా పై రెప్ప క్రింది రెప్పపై వాలగానే. . . ఇదుగో ఇందాక వచ్చిన కలల్లాంటివి నిద్ర ను ఇట్టే ఎగర గొట్టేస్తున్నాయి. ఆతృత, భయం

నా పక్కనే నిద్రిస్తున్నాయి అతను లేని ఒంటరి మంచంపై.

నా నిద్రను చెడగొట్టే గురక ఇప్పుడు ఇంటికి ఆ మూల ఉన్న గదిలో కరోనా క్వారెంటాయిన్ లో ఉంది. నాకు వినిపించకుండా నాలుగు గోడలు చుట్టూ కట్టుకొని దూరాల తలుపు బిగించి తన అలికిడిని దాచేస్తున్నది. అవును ఆయనకి పాజిటివ్. గది లోపల తను. గది బయట గుబులు గుండెతో నేను.

ఉదయమంతా ఎలానో మనిషి మసులుతున్న వైనం తెలుస్తున్నది. భోజనానికి ఓరగా తెరుచుకొనే తలుపులోంచి తనని చూస్తున్నాను. మాటి మాటికీ ఫోన్ చేసి మాట్లాడుతూనే ఉన్నాను. వేదనంతా రాత్రిళ్లే!

తన ఆరోగ్యం ఎలా ఉందో. . . . గది లోపల ఒంటరిగా ఏ నొప్పిని అనుభవిస్తున్నాడో. . . . తాకేందుకు లేదు. . . . ఏ జ్వరం కమ్ముకుందో. . . . ! ఆవేదన నిండిన అంతరంగం.

ధర్మా మీటర్ ఎంత కాలిపోతుందో. . . ఆక్సీ మీటర్ ఎంత వాలిపోతుందో. . . . ఉదయం అతని స్వరం వినేంత వరకూ సుదీర్ఘ నరకం. ఈ నరకంలో నాకు సాంత్వన ఇస్తున్నది ఇప్పుడు తన గురకే. తను హాయిగా నిద్రపోతున్నాడు. నాకోసం శ్వాసిస్తున్నాడు అని తెలిపే ఆశాతరంగం తనే!

తెల్లవారే వరకూ తెరలు తెరలుగా అది వినిపిస్తుంటేనే ఇప్పుడు నాకు హాయి నిదుర.

ఆ గది తలుపులు తెరుచుకొని ఆయన వచ్చేంతవరకు ప్రతి రాత్రీ నాతో సంభాషించే ఒకానొక ప్రియ ధ్వని!

నేను ఎదురుచూసిన రోజు రానే వచ్చింది. తను క్వారంటాయిన్ నుండి ఆరోగ్యంగా బయటికి వచ్చారు. ఆనందం, దుఃఖం ఒకేసారి కలిగాయి. 'నెగెటివ్' పదం ఇప్పుడు ఎంత 'పోజిటీవ్ వైబ్రేషన్స్' ని ఇస్తున్నదో. మసక బారిన చంద్రుళ్ళా ఉన్న తనని తలారా స్నానం చేయించి, సాంబ్రాణి ధూపం వేసి వేడి వేడి భోజనం వడ్డించాను. రోజూ ఆ తలుపు ముందు అన్నం కంచం పెట్టేటప్పుడు ఎంత క్షోభ పడేదాన్నో నాకే తెలుసు. పక్కన కూర్చుని తృప్తిగా వడ్డిస్తుంటే నా కళ్లల్లో నీళ్లు చిప్పిల్లాయి.

వంటిల్లు సర్దుతూ కిటికీ లోంచి చూసాను, వెన్నెల విరగ కాస్తుంది. ఇన్ని రోజులూ చీకటి ఇంట్లో మసలుతూ బయటి ప్రపంచాన్నే మర్చిపోయాం. దిండూ, పరుపూ తీసుకొని డాబా మీద పరిచాను. నీరసంగా ఉన్న తనని మెల్లగా మెట్లెక్కించి పైకి తీసుకు వచ్చాను.

"అబ్బా ఎంత అందంగా ఉంది ప్రేమీ . . . ఈ గాలినీ, ఆకాశాన్ని, పచ్చదనాన్నీ చూసీ ఎన్ని రోజులైంది. 14 రోజులూ 14 ఏళ్ల జీవిత ఖైదులా గడిచింది. దేవుడిచ్చిన ప్రకృతి ఎంత గొప్పది. మనమే దానిని నాశనం చేసుకొని ఇలాంటి దుర్దినాలని ఆహ్వానిస్తున్నాం. ఏదేమైనా ఈ నల్లటి మేఘం త్వరగా ప్రపంచాన్ని వదిలి పోవాలి. " ఆనందం, ఆవేదనా కలగలిపిన స్వరంతో అన్నారు. "అవును. " అన్నాను.

విశ్రాంతి గా మేనువాల్చాము. అప్పుడొచ్చింది నాకు దుఃఖం. నన్ను దగ్గరకు తీసుకొని "చాలా నలిగిపోయావు నా గూర్చి ప్రేమీ." అన్నారు ఆర్తిగా నా కళ్ళ నీళ్లు తుడుస్తూ.

కొంచెం సేపటికి తేరుకొని అప్పుడు చెప్పాను నేను రాత్రిళ్ళు తన గూర్చి పడ్డ మధనం గూర్చి. తన గురక నా నేస్తం ఎలా అయ్యిందో. పెదవుల్లో చిరునవ్వు దీపం వెలిగించుకొని

మంద్రంగా చిరుగాలిలా అన్నారు "నాకు తెలుసు ప్రేమీ. . . . నీ నీడ తలుపు సందుల్లోంచి నా గదిలో పడినప్పుడూ, నీ మెత్తటి అడుగుల సడి నాకు వినిపించినప్పుడూ నువ్వు ఎంత ఆందోళన చెందుతున్నావో. . . ఉదయాన్నే రాత్రి నిద్ర పట్టిందా అని నువ్వడిగే ప్రశ్నలను బట్టే నువ్వు నిద్ర మాని నాకోసం జాగారం చేస్తున్నావని. నువ్వు ఆ తలుపుకి ఆవల ఎలా ఉన్నావో అనే ఆందోళన తో నాకు మాత్రం నిద్రెక్కడిది. . . నాకేదైనా అయితే నువ్వెలా అనే ఆలోచనే నన్ను కుదిపేసేది ప్రేమి. నువ్వు రోజూ రాత్రి గుమ్మం దగ్గర తచ్చాడినప్పుడల్లా నా గుండె బరువెక్కేది నా పట్ల నీ ప్రేమ తలుచుకొని. అందుకే నేను హాయిగా నిద్రపోతున్నాను అని తెలిస్తే నవ్వు కుదుట పడతావు అని నేనే ప్రయత్నపూర్వకంగా మేలుకువలోనే గురక పెట్టేవాన్ని నువ్వువెళ్లే వరకూ" అన్నారు.

ఒక్కసారిగా ప్రేమాతిశయం పొంగింది నాలో. గట్టిగా హత్తుకున్నాను తనని.

"ఇప్పుడు నిన్ను చూశాక, నీ చేతి వంట తిన్నాక, ఈ వెన్నెల పందిరి కింద నిజంగా నిద్ర వస్తుంది ప్రేమి. ఆపుకోలేనంత నిద్ర. ఇప్పుడిక నీకు నా గురకే తోడు" నవ్వుతూ నిద్రలోకి జారుకున్నారు. నేను తృప్తిగా తన గుండెలపై తల వాల్చి కళ్ళు మూసుకున్నాను. నా గుండె చప్పుడూ, తన గురక సవ్వడీ కలిసి ఇప్పుడొక కొత్త రాగాన్ని సృష్టిస్తూ ఆ వెన్నెలకాశపు అంచుల్ని తాకసాగాయి.  నా  ప్రియ ధ్వనిని ఆపే తలుపులేవి ఇప్పుడు  లేవు!

American Telugu Association
Passion For Our Culture, Compassion For Our People
అమెరికా తెలుగు సంఘం

# కనపడని పునాది

**ఉప్పల పద్మ**

**(దీపావళి కథల పోటీలో తృతీయ బహుమతి గ్రహీత)**

దూరంగా ఒక చెట్టు
ఒంటిమిట్ట మేడలా ఉంది
తన చీరగుడ్డతో కట్టిన ఉయ్యాలలో చంటిబిడ్డ
బిడ్డకు సూర్యునికి మధ్య చెట్టు గొడుగైంది
పసిబిడ్డను వదిలి
చెట్టుతల్లికి ఒప్పగింతలు పెట్టి
ఆకలిని తీర్చే రాళ్ళ గుట్టకు సాగిన ఆమె
పొద్దంతా రాళ్ళే కొడుతుంది
తను కొట్టే ఒక్కో రాయి
తనకు తన బిడ్డకు ఒక్కో అన్నం ముద్ద
మధ్య మధ్యలో పేగు తీపిని
ఎండకు మెరుస్తున్న చెమటచుక్కల్లో
చూసుకుంటూ
ఉలిక్కిపడే ఆ అమ్మ కష్టాన్ని చూసి కష్టానికే
కష్టం అనిపించదా..

పొద్దస్తమానం తన ఒక్కో రక్తపు బొట్టును
పెట్టుబడిగా పెట్టి
కొండలెన్నో తొలచి
సాటి మనుషుల పాదాలు కందకుండా
నున్నటి బండలు అందించే ఆమె పనితనం
ఎన్నో ఇండ్లకు వెలకట్టలేని సొగసు

పచ్చలు పచ్చలై నెర్రెలు వారిన నేలను పోలిన
అరచేతులతో
పట్టెడు మెతుకులను నోటికాడికి పట్టుకు
పోలేని తన కష్టం
బీటలు వారిన నేల తల్లి బాగా అర్థం
చేసుకోగలదు

విసుర్రాయి కింద నలగ్గొట్టిన పప్పును
చూస్తుంటే
శ్రమ కౌగిలిలో చితికిపోతున్న ఆమె
కనిపిస్తుంది

ఆకాశాన్నంటే మేడలు
నిటారుగా నిలబడ్డానికి
ఆమె చేతులు ఎన్ని పోట్లు భరించాయో
ఆ పోట్లన్నీ ఎన్నో అంతస్తులకు
కంటికి కనపడని పునాదులు

మండే ఎండలో
కాలే బండపై తాను ఎదుర్కొనే తండ్లాట
రోటి పచ్చడి రుచికి కూడా ఎరుక

ఏ ఇంటి పెండ్లికైనా ఆమె చెక్కిన సానసే
పెద్ద ముత్తయిదువ
ఇన్నింటిలో భాగస్తురాలై ఉండి
ఏ భోగము ఎరుగని ఆవిడ కష్టాన్ని చూసి
కష్టానికే కష్టం అనిపించదా..

ఆమె రాళ్ళే కొడుతుంది
ఏ రాయి మనసన్న కరగదా అనే ఆశతో
తరగని కష్టాలకు ఎదురీదుతుంది

---

ఉప్పల పద్మ

**వృత్తి** : *స్కూల్ అసిస్టెంట్ - తెలుగు*

**ప్రవృత్తి**: *రచనావ్యాసంగం*

ముద్రిత రచనలు:

* *వికసించిన ఆకాశం ( కవిత్వం)*
* *మిణుగురులు (బాలల కవిత్వం)- సంపాదకత్వం*
* *బడి పిల్లల కథలు - సంపాదకత్వం*

*(నల్లగొండ జిల్లా)*

**అముద్రిత రచనలు**:

* *ఆకురాయి ( విమర్శ వ్యాసాలు)*
* *ఆకాశమే హద్దుగా (కథల సంపుటి)*

*వివిధ వార్తా పత్రికలు మాసపత్రికలు, వివిధ సంకలనాలలో పలు ప్రక్రియలలో రచనలు ముద్రితం.*

# శ్రాద్ధం
## కుంతి

సంధ్యాఛాయలు నేలపైన కమ్ముకుంటున్నాయి. పక్షులు గూళ్ళకు మరలుతున్నాయి.

అంబారావాలతో గోవులు పాకలకు చేరుకుంటున్నాయి .

చెరువు ప్రక్కన కూర్చొని ఆకాశం కేసి అదే పనిగా చూస్తున్న జానకి రామయ్యకు మబ్బులు

వికృతాకారంలోకి మారి తనను భయపెడుతున్నట్లుగా అనిపించ సాగింది.

వెతుకుతున్న వేణుకు, చెరువు గట్టు దగ్గర అన్య మనస్కంగా కూర్చొని ఉన్న మేనమామ జానకి రామయ్య కనిపించాడు.

జానకి రామయ్య, వేణులు దాదాపు ఒక తోటి వారు. స్నేహితుల్లా, ఒకరికి ఒకరుగా ఉంటారు.

వేణుకు మేనమామ అంటే అమితమైన ప్రేమాభిమానాలు. మేనమామ అలా దిగులుగా కూర్చోవడం చూసి కలత చెందిన వేణు, "ఇపుడే ఇంటికి వెళ్ళాను. నీవు మధ్యాహ్నమనగా ఇంటి నుండి వెళ్ళా వని అత్తయ్య చెప్పింది. వెతుకుతూ, వెతుకుతూ............. ఇక్కడ ఉండవచ్చు అనుకోని వచ్చాను"

"......................"

"అత్తయ్య మాటలను బట్టి కొంత అర్ధమైనది. మిగిలనది అర్ధం చేసుకోగలను"

"............................"

" మామయ్య ! ఇదెప్పుడూ ఉన్నదే కదా! తాతయ్య, అమ్మమ్మల తద్దినాలు వచ్చినప్పుడల్లా నీవు ఎంతటి క్షోభను ఎదుర్కుంటున్నావో నాకు తెలుసు"

"......................"

మౌనంగా ఉన్న మామయ్యను చూస్తూ, "యేమి జరిగింది మామయ్యా!" అన్నాడు ఆప్యాయంగా భుజం పైన చేయి వేస్తూ

ఆ ఆప్యాయతతో కూడిన మాటలకు కదిలిపోయిన జానకి రామయ్య ఒక్కసారిగా కళ్ళల్లో నీళ్ళు తెచ్చుకున్నాడు.

"అర్ధమైంది మామయ్యా! పోయిన సారి తాతయ్య తద్దినం నాడు జరిగినట్లే, ఈ సారి అమ్మమ్మ తద్దినం నాడు కూడా యేదో జరిగి ఉంటుంది"

"ఔను వేణు! ఈ రోజు కూడా ఎప్పటిలాగా తద్దినం అంతా అస్తవ్యస్తంగా జరిగింది. మా అమ్మకు ప్రేమగా ఇంత అన్నం పెట్ట లేకపోయాను"

యేదో జరగకూడనిదే జరిగినదని ఊహించిన వేణు మరింత ప్రేమగా అతని చేయిని పొదివి పట్టుకున్నాడు

"నాకు మా అమ్మా, నాన్నల తద్దినాలు వస్తున్నాయంటే చాలు దడ పుట్టుకు వస్తుంది. నీకు తెలియనిది కాదు, నాది గతి లేని సంసారంకాదు. శృతి లేని సంసారం. నీకు తెలియనిది యేదీ లేదు.

మీ అత్తయ్యకు మా అమ్మా నాన్నలంటే పడదు. వాళ్ళు ఉన్నప్పుడు పట్టెడన్నం పెట్ట లేదు.

మంచీచెడు చూడలేదు. ఉన్నంత కాలం కాల్చుకొని తిన్నది. నా భార్యకు చెప్పలేక,

మా అమ్మానాన్నలు పడే బాధలను చూడలేక నేను పడ్డ నరకం మామూలుది కాదు.

నిజానికి వాళ్ళు చచ్చిపోయినాక నాకు కాస్త శాంతి దొరికింది. ఆ శాంతి మాత్రం ఇదిగో వాళ్ళ తద్దినాలు వచ్చినపడు మళ్ళీ భగ్నమవుతుంది"

" ఇంతకీ అసలు యేమి జరిగింది"

"గతవారం రోజులుగా తద్దినానికి తగిన యేర్పాట్లు చేసుకున్నాను. మీ అత్తకు ఒక్క పని చెప్పలేదు. నిన్న ఇల్లంతా శుభ్రం చేసుకున్నాను. కూరలు, సరుకులు తెచ్చాను. తెల్లవారు నాలుగు గంటలకు లేచి శుచి, శుభ్రతతో వంటలు చేశాను. ఇన్ని పనులు ఒంటరిగా చేసుకుంటూనే మీ అత్తయ్య తో,

" నీవు నాకు యే సహాయం చేయాల్సిన పనిలేదు. భోక్తలు వచ్చి వెళ్ళే వరకు, నోటిని కట్టేయి"అని బుజ్జగించి చెప్పాను.

మధ్యాహ్నం భోక్తలు వచ్చారు. తద్దినం బాగానే ప్రారంభమైనది. బ్రాహ్మణుల కాళ్ళు కడిగాను.

వాళ్ళ భోజనానికి అరిటాకులు వేశాను. వడ్డన ప్రాంభించాను. వాళ్ళు భోజనం చేస్తున్నారు.

వచ్చిన వాళ్ళల్లో ఒక బ్రాహ్మణుడు "కోడలు కనబడడం లేదే ?" అన్నాడు.

ఆ మాట వినగానే మీ అత్తయ్య, సర్రున బెడ్ రూమ్ నుండి బయటికి వచ్చి,

"యేం, నేను కనబడకపోతే మీ అమ్మకు ముద్ద మింగుడు పడదా. నాకు వాళ్ళకు పెట్టే ఓపిక లేదని చెప్పండి. ఉన్నన్నాళ్ళు నన్ను రాచి రంపాన పెట్టారు. చచ్చినాక మాసికాలు, తద్దినాలు అని చంపుతున్నారు" అంటూ చేతులూ, మూతులూ తిప్పుతూ అన్నది.

నేను అక్కడికి కళ్ళ తో సైగలు చేస్తున్నా పట్టించుకోకుండా, "తింటే తినమనండి లేదా వెళ్ళిపొమ్మని చెప్పండి" అన్నది.

దానితో వాళ్ళు నాదిక్కూ,మీ అత్త దిక్కూ చూస్తూ, "తినాలా? వద్దా?" అన్నట్లుగా చూస్తుంటే,

"క్షమించండి. ఆవిడ కి ఒంట్లో బాగా లేదు. మీరు కానీయండి'అన్నాను.

"నాకు యే రోగాలు, రొష్టులు లేవు. లేనివి చెప్పి ఊళ్ళో నన్ను రోగిష్టి మనిషినని ప్రచారం చేయకండి" అంటూ వాళ్ళ వైపు తిరిగి, "వచ్చిన వాళ్ళు పెట్టింది తిని పోవచ్చు కదా ఇచ్చకలు కచ్చకాయలు ఎందుకు?" అన్నది పెడసరంగా

అక్కడ జరుగుతున్న వ్యవహారం ముదురుతున్నట్లుగా భావించడంతో ముగ్గురు బ్రాహ్మణులలో పెద్దవాడైనా శ్రీరామ శర్మ, ఉత్తర ఔపోసన పట్టి లేచాడు. మిగిలిన వాళ్ళు కూడా అలాగే లేచారు.

నేను వారికి క్షమాపణలు చెబుతున్నా వినకుండా, నేను ఇస్తున్న సంభావన, ధోవతులు, చెంబులు తీసుకోకుండా, ఆశీర్వదించి వెళ్ళిపోయారు. దానితో మనసు విరిగి ఇక్కడికి వచ్చేశాను"

"అర్ధమయినది మామయ్యా! ఇలా నీవు బాధ పడడం చాలా కాలంగా చూస్తున్నాను. ఎప్పటి నుండో కొన్ని విషయాలు నీతో చెపుదామనుకుంటున్నాను. ఇపుడు సందర్భం వచ్చింది "

"యేమిటీ ?" అన్నట్లుగా చూశాడు జానకి రామయ్య.

"తద్దినం అనేది తరతరాలుగా మన పెద్దలు మనలో కల్పించిన విశ్వాసానికి సంబంధించిన విషయం. ఈ విషయాన్ని కానీ దీనికి సంబంధించిన శాస్త్రాన్ని కానీ నేను తప్పుపట్టడం లేదు. దానిని విమర్శించే అంత జ్ఞానం కానీ, అవసరం కానీ నాకులేదు"

వేణు యేది చెప్పినా హేతుబద్దంగా చెపుతాడన్న నమ్మకం ఉన్న జానకి

రామయ్య, ఆతని మాటలను ఆసక్తిగా విన సాగాడు.

మామయ్య తన మాటలను వింటున్నాడని గమనించిన వేణు, మళ్ళీ మొదలుపెట్టాడు

“సంవత్సరానికి ఒకసారి చనిపోయిన వ్యక్తి తాలూకు కొడుకులు,కోడళ్ళు, బిడ్డలు,అల్లుళ్ళూ మనవలు, మనవరాళ్ళు అంతా ఒకరోజు ఒక చోట కలుసుకొని, ఆ చనిపోయిన వారి పేరు చెప్పుకొని, నలుగురికి భోజనం పెట్టి, తాము ఇంత పెద్దవారి ప్రసాదంగా తినడంలో కుటుంబ విలువలు, సంతోషం దాగి ఉన్నాయనడంలో కూడా యే మాత్రం సందేహంలేదు.

పైగా తల్లిదండ్రుల తద్దినం పేరనైనా అందరూ ఒకచోటకలుసుకోవడం, మనస్పర్ధలు ఉన్న కుటుంబాలలో కూడా ఆ ఒక్క రోజు అన్నీ మరిచిపోయి, కలిసి భోజన చేయడం లాంటి మంచి అంశాలు కూడా ఈ తద్దినంలో ఉండడం విశేషం.

కాబట్టి తద్దినం పెట్టడం వలన చనిపోయిన వాళ్ళకు అన్నం పెట్టామా లేదా అన్నది పక్కన పెడితే, చనిపోయిన వ్యక్తి తాలూకు బ్రతికి ఉన్న వాళ్ళను ఒక్క చోట కలిపే సాధనంగా మాత్రం తప్పక చెప్ప వచ్చు”

“ఇంతకీ ఏమంటావురా న నువ్వు?”

“ తల్లిదండ్రులు బ్రతికినన్ని నాళ్ళు వాళ్ళకూడూ, గుడ్డా చూడక, యేదో జరిగిపోతుందన్న భయంతో తద్దినాలు పెట్టడం ఎంత సమంజసం. కొందరికి ప్రేమా ఆప్యాయతలున్నా పెట్టలేని పరిస్థితిలో ఉంటే వారికి ఎంత బాధ. ఇదంతా ఒక ఎత్తు అయితే పెట్టాలని ఉన్నా ఉన్న వివిధ కారణాల చేత పెట్టలేకపోవడం, పెట్టాలనుకున్నప్పుడల్లా కర్త తనకు తాను తద్దినం పెట్టుకున్నంత బాధ పడడం అవసరమా. శ్రద్ధతో పెట్టేది శ్రాద్ధం. అదిలేనప్పుడు బలవంతపు తద్దినాల బాధ అవసరమా? ”

“అంటే తద్దినాలు అవీ పెట్ట వద్దంటావా?”

“నేను పెట్ట వద్దు అనడంలేదు. పెట్టాల్సిన పద్ధతిలో పెట్టలేకపోయినా, పెట్టలేని పరిస్థితిలో ఉన్న మనసును కష్ట పెట్టుకోవద్దు అని అంటున్నాను. ఒక్క మాటలలో చెప్పాలంటే తద్దినాలు పెట్టడానికి అవకాశాలు లేనపుడు మార్గాంతరం వెతకడం మంచిది. లేదా మనసులో దండం పెట్టుకున్నా మంచిదే.

మరొక్క మాట, పెట్టకపోతే మన తల్లిదండ్రులు మనను శపిస్తారని, కుటుంబానికి కీడు జరుగుతుంది అనడం చాలా తప్పు. ఇది కేవలం మనను ప్రేమించే పెద్ద వాళ్ళను కించపరచడమే. చచ్చి స్వర్గాన ఉన్న వారికి, దేవుళ్ళలో కలిసిన వారికి మనలా రాగ ద్వేషాలు ఉంటాయా? నీవు పెట్టకపోతే వాళ్ళు శాడిస్ట్ లలా మారి నిన్ను శపిస్తారా?”అన్నాడు వేణు కొద్దిగా ఆవేశ పడుతూ

“వీలు లేదని, పరిస్థితులు బాగాలేవని పెట్టకపోతే ఎలారా? మార్గాంతరాలు ఎందుకురా ”

“మామయ్యా! ఇంటిలోనే పెట్టాలని లేదు. బాగా డబ్బులు ఖర్చు పెట్టి చేయాలని లేదు. శ్రద్ధా భక్తులతో పద్ధతిగా క్రతువులు నిర్వహించే మఠాలలోనో గుడులలోనో పెడితే యే బాధా ఉండదు”

“మఠం లో పెడితే ఏమి బాగుంటుంది రా. అయినా నలుగురు నవ్విపోరు?”

“మామయ్యా! మఠాలు, గుడులలో కూడా నిష్ఠగా, సంప్రదాయ బద్ధంగా శ్రాద్ధకర్మలు నిర్వహిస్తున్నారు కా బట్టి సందేహం మాని ఇక ముందు అలాంటి స్థలాలలో తద్దినాలు పెట్టుకో. ఇక నలుగురు సంగతి అంటావా? నీవు ఇంత హింసకు గురి అయి నలుగురి మెప్పు పొందే కంటే నీకు తోచిన విధంగా మంచి పని చేసి నలుగురితో ఆక్షేపించబడినా బాధ పడాల్సిన పనిలేదు”

“ఇలా చేస్తే పెద్దలు ఆశీర్వదిస్తారా?”

“యే సందేహం లేదు. ఇంకా నన్నడిగితే యే అనాథ శరణాలయం లోనో ఆరోజు నీకు చేతనయినంత మందికి చనిపోయిన వాళ్ళ పేరు పైన అన్న దానం చేయి. ధర్మం, మానవత్వం రెండు నిలుస్తాయి.

చనిపోయిన వారి పేరు మీద కాలే కడుపులకింత పట్టెడన్నం పెట్టినపుడు తింటున్న వాళ్ళ ముఖంలో కలిగిన ఆనందాన్ని చూడు. నీవు తద్దినం నాడు పెట్టినది పైనున్న వాళ్ళు తినడం నిజమే అయితే నీవు ఎప్పుడు ఎక్కడ ఎవరికి పెట్టినా తప్పక వారు తింటారు. నిన్ను ఆశీర్వదిస్తారు. మంత్రం లేకుండా పెట్టడం వల్ల ఇది ఎలా సాధ్యం అనకు? మనస్ఫూర్తిగా చేయి.

నీ మనోభావనయే మంత్రంగా పని చేసి నీ పూర్వీకుల కడుపు నిండుతుంది”.

“నీవు చెప్పేది బాగానే ఉన్నది కానీ చిన్నప్పటి నుండి సంప్రదాయపు చట్రంలో ఆలోచిస్తూ పెరిగినవాడిని ఇలా చేయడం తప్పేమో అనిపిస్తుంది?”

“గుడులలో, మఠాలలో సమస్య లేదు. ఇంటిలో చేయడం లేదని తప్ప మిగిలిన క్రతువు అంతా బాగానే జరుగుతుంది. కాబట్టి సమస్య లేదు. ఇక అనాథ శరణాలయం లో భోజనాలు పెట్టావా అది ఇంకా మంచిది. చనిపోయినా వారి పట్ల ప్రేమానురాగాలతో శ్రద్ధతో చేస్తున్నావు కాబట్టి అది శ్రాద్ధమే అవుతుంది. అయినా ఇలానే చెయ్యాలీ, ఇదే సరైనది అనినేను చెప్పడం లేదు. అవకాశం లేనప్పుడు ఇలా ప్రయత్నం చేస్తే దీని వల్ల ధర్మానికి ధర్మం, మానవత్వానికి మానవత్వం అనేదే నా భావన”

వేణు మాటలకు ఆలోచనలలో పడిన జానకి రామయ్య తో, “లే మామయ్యా! మనం ఒక చోటికి వెళ్ళాలి”అన్నాడు. “ఎక్కడికి రా” అనేలోపు స్కూటర్ స్టార్ట్ చేసి, “ముందు పద” అంటూ, జానకి రామయ్యను త్వర పెట్టాడు. జానకి రామయ్య బండి ఎక్కగానే ముందుకు కదిలాడు.

North America Telugu Society
NATS
ఉత్తర అమెరికా తెలుగు సంఘం

వాళ్ళిద్దరూ ఆ పట్టణానికి చాలా దూరంలో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఒక ఆశ్రమానికి చేరుకున్నారు. వేణూను జానకి రామయ్య మౌనంగా అనుసరించాడు.

అప్పటికే ఆశ్రమంలో రాత్రి ప్రార్థన ముగిసింది. భోజనాల సమయం అయింది. సుమారు యాభై అరవై మంది వృద్ధులైన స్త్రీ పురుషులు భోజన శాలకు ప్రవేశించారు.

అప్పటికే వేణు పురమాయించిన క్యాటరర్స్, రకరకాల పదార్థాలతో భోజనాలను సిద్ధం చేశారు.

మామయ్య ముఖంలో కనిపిస్తున్న ప్రశ్నలకు సమాధానంగా, “ఈ రోజు అమ్మమ్మ తద్దినం కదా. అందుకే ఈ రోజు ఇక్కడ వీళ్ళకు నా ఖర్చుతో భోజనాలు యేర్పాటు చేశాను” అంటూ తన బ్యాగ్ లో ఉన్న జానకి రామయ్య వాళ్ళ అమ్మ లామినేటెడ్ ఫోటో తీసి అందరికీ కనబడేలా పెట్టి, ఆశ్రమ నిర్వాహకులతో, క్యాటరర్స తో భోజనాలు వడ్డించండి” అన్నాడు.

ఆశ్రమ నిర్వాహకులు ముందుగా అక్కడే ఉన్న దేవుడి విగ్రహాలకు నైవేద్యం పెట్టి, భోజనాలకు అనుమతినిచ్చారు.

వేణు భోజనాల దగ్గర కూర్చున్న వృద్ధులకు చేతులెత్తి నమస్కరిస్తూ, “ఈ రోజు మా అమ్మమ్మ గారి తద్దినం. దయచేసి అందరూ తృప్తిగా భోజనం చేయండి. మీకు ఇలా సేవ చేసే అవకాశం కలిగించిన మీ అందరికీ నా కృతజ్ఞతలు” అన్నాడు.

భోజనాలు వడ్డించడం ప్రారంభించారు. వేణు తానూ వడ్డించ సాగాడు.

విషయం, ఉద్దేశ్యం అర్థం కావడానికి జానకి రామయ్యకు కొద్ది సమయం పట్టింది.

ఒక మూల కూర్చున్న పండు ముత్తయిదువను చూడగానే జానకిరామయ్యకు తన తల్లి గుర్తుకు వచ్చింది. వెంటనే తానూ వడ్డన లోకి దిగాడు. అన్నీ పదార్థాలను అందరికీ కొసరి కొసరి వడ్డించాడు. ముఖ్యంగా ఆ వృద్ధురాలి దగ్గరికి వెళ్ళి మరీ మరీ అడిగి వడ్డించాడు. తన తల్లికి కాకర కాయ అంటే చాలా ఇష్టం. ఆ పదార్థం అక్కడ ఉండటం తో, ఆ కూరగాయను ఆమె కూడా ఇష్ట పడటం తో, దానిని ఒకటికి రెండు సార్లు అడిగి మరీ వడ్డించాడు. భోజనాలు అయ్యాయి.

ఆ వృద్ధురాలు జానకిరామయ్యను దగ్గరికి పిలిచింది.

“ కడుపు నిండింది నాయనా!”అంటూ ఆశీర్వదిస్తున్నట్లుగా చేతులను తలపైన ఉంచింది.

ఆమాటలతో ఎక్కడో గూడు కట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకొని జానకిరామయ్య కళ్ళల్లోకి వచ్చింది. మధ్యాహ్నం నుండి అనుభవిస్తున్న క్లేశం తీసేసినట్లు అనిపించింది.

తనను తాను నిగ్రహించు కుంటూ, ఆమె కాళ్ళకు దండం పెట్టాడు.

ఇంతలో వేణూ ప్రసాదం తీసుకొని వచ్చాడు. “మామయ్యా! ఉదయం నుండి నీవు యేమీ తినలేదు. కాస్తా యీ ప్రసాదం తిను” అన్నాడు.

జానకి రామయ్య దానిని భక్తితో తన తల్లి ప్రసాదంగా స్వీకరించాడు.

కార్యక్రమం ముగియడంతో అందరి దగ్గర సెలవు తీసుకొని వేణూ, జానకి రామయ్యలు బయలుదేరారు.

మౌనంగా ఉన్న మామయ్య ను చూస్తూ, “ఎట్లా అనిపించింది మామయ్యా!”అన్నాడు

“వచ్చే కార్తీక మాసం లో తాతయ్య తద్దినం. ముందుగా మన ఊళ్ళో ఉన్న మఠంలో శ్రాద్ధం నిర్వహిద్దాం. ఆ తరువాత ఇక్కడ భోజనాలు యేర్పాటు చేద్దాం. ఆ యేర్పాట్లు చూడు” అన్నాడు.

వేణు “అలాగే “ అంటూ స్కూటర్ ను ముందుకు నడిపాడు.

జానకి రామయ్య ఆకాశం వంక చూశాడు. ఆకాశంలో తన తల్లిదండ్రుల రూపాలు ఆహ్లాదకరంగా కనిపిస్తూ, ఆశీర్వదిస్తున్నట్లుగా అనిపించాయి




SIDDHENDRA KUCHIPUDI ART ACADEMY
FOUNDER AND ARTISTIC DIRECTOR: SWATHI ATLURI-GUNDAPUNEEDI
PHONE: 732-429-2948
EMAIL: SIDDHENDRAKUCHIPUDI@GMAIL.COM
WWW.SIDDHENDRAKUCHIPUDIARTACADEMY.COM
HTTPS://WWW.FACEBOOK.COM/SIDDHENDRAKUCHIPUDI

Sponsors:
New York Life | Dakshin | Balaji Flowers Usa | GODAVARI USA | CANADA | Southern Spice | Biryani Junction
Srilatha Collections LLP | Website: srilathacollections.com
Media Support :
mana tv HD | TV5 News | TVASIA Telugu | Telugu NRI Radio | TV9 | GNN | Sakshi TV | US 1 Television | SUNRISE TV

# అంటరానివాడు

## శింగరాజు శ్రీనివాసరావు

అవనికి ఎదురుగా నిలిచిన ఆకాశంలా
ఎదురుగా ఉన్నా ఎదను తాకలేని దౌర్భాగ్యం

రాలే స్వాతి వానచుక్క కోసం నోరు తెరుచుకుని నిలబడ్డ
ఆలిచిప్పలా మంచిరోజు కోసం ఎదురుచూసే బ్రతుకుచిత్రం

మాంత్రికుడి ప్రాణాలను మోస్తూ సప్త సముద్రాలకు ఆవల
సైపుకు తప్ప, స్పర్శకు నోచని ప్రేగు తెంచుకున్న చిలకలు

భూతవైద్యుడికి చిక్కని శక్తివంతమైన పిశాచంలా
మనిషి మేధకు అందని కరోనా ఆలింగనం

నేడు పూసిన నవ్వులు, రేపటికి చితిమంటల కోరల్లో
గమ్యం, అగమ్యమైన జీవనయానపు కౌగిలిలో

అధికారపీఠపు అహంకారం, అడుక్కుతినే సత్తుబొచ్చెలు
ఆదిభిక్షువు నివాసస్థలంలో సమానత్వాన్ని చాటుకుంటూ

తరువులకు తలకొరువులు పెట్టిన పాపం శాపమై
దహనానికి కూడ నోచుకోని వ్యాధిగ్రస్త పార్థివమైంది

ఊటనిచ్చే బావుల ఊపిరి తీసిన పైశాచికం
ఊపిరితిత్తులను ఉక్కిరిబిక్కిరి చేసింది

ప్రకృతిని ఆక్రమించాలనుకున్న మనిషి అత్యాశ
భస్మాసుర హస్తమై భువిని బూడిద చేస్తున్నది

# భయం...భయం...భయంతావ్ సింఘా

శింగరాజు శ్రీనివాసరావు

ప్రపంచపటం నిండా నెత్తురు చూడని మరకలు
అగ్గిపెట్టెలో ఇరుక్కున్న పుల్లల్లా శవాలగుట్టలు
ఎటుచూసినా భయం...భయం...భయం

ఎగిరిపోయిన విహంగాలు వాడిన రెక్కలతో
నేలకు ఎముకలను రాసుకుంటూ గూటివైపుకు
అరచేతిలో ప్రాణాలను అల్లల్లాడించుకుంటూ

శరీరాన్ని వంచాలనుకున్నా దొరకని గ్రాసం
పొయ్యిలోకి ఎండుకట్టెలున్నా
పొయ్యిమీద నిండుకున్న చట్టికుండ

ఆసుపత్రులలో అరుగుల మీదే ఆగిపోతున్న ప్రాణాలు
ప్రాణం విలువను వ్యాపారం చేసిన వైద్యరంగం
శవాలను కూడ వదలని దళారీ చురుకుదనం

స్మశానవాటికలోను సెన్సెక్స్ పరుగులు
వేలం పాటకు వేదికైన పార్థివదేహాలు
కూలీవాని నుంచి కోటీశ్వరుని వరకు ఒకే చితి మీద

ప్రాణవాయువునిచ్చే ప్రాణిని చంపిన నేరం
భస్మాసుర హస్తమై భవితను శాసిస్తున్నది
అష్టదిగ్బంధనంలో ఇరుక్కుపోయిన మనిషి

మలయమారుతాలు వీస్తున్నా పీల్చుకోలేని దౌర్భాగ్యం
మరణానికే మరణశాసనం వ్రాసే మొక్కలే
కరోనా మరణాలకు మందులైన వైనం

ప్రకృతినే దైవంగా తలచే విజ్ఞత పెరగాలి
శ్రమే దైవమన్న సిద్ధాంతం పునరావృతం కావాలి
కడుపులో పిండంతో పాటు నేలలో బీజం పడాలి
మనిషితో పాటు మొక్క ఎదిగి నేల పచ్చన కావాలి.

---

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# నివాళి

## ఉప్పలూరి మధుపత్ర శైలజ

"సి. ఎస్. ఆర్. ఫౌండేషన్ పేరెన్నిక గల వృద్ధాశ్రమం. ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, జంటను కోల్పోయిన ఒంటరి వాళ్ళు, ఏకాంత జీవితం కోరుకునే వాళ్ళు, ప్రశాంత జీవనాన్ని అభిలషించినవారు, ఇలా ఎందరో ఆవృద్ధాశ్రమంలో జేరి ఆనందంగా ఉంటున్నారు.

సాహిత్యకారులు, రచయితలు, నటులు, వివిధ రంగాలలో నిష్ణాతులైనవారు అక్కడ సహజీవనం చేస్తున్నారు. నెలకొకసారైనా సాహితీ సభను నిర్వహించుకుంటారు. ఆసభలలో పలు సామాజిక, సాంస్కృతిక విషయాలను చర్చించుకోవడం, ఒకరికొకరు సలహాలను, సూచనలను చెప్పుకోవడం జరుగుతుంది.

ఆనంద్ ఆఆశ్రమంలో జేరి ఒక సంవత్సరం గడిచిపోయింది. అతను ఒక విలక్షణమైన నటుడిగానే బాహ్యప్రపంచానికి తెలుసు. కానీ అతనిలో నిగూఢమై ఉన్న కవిని ముందుగా గుర్తించింది మాత్రం అతని భార్య శాంతి. నటుడిగా జీవితాన్ని ఆరంభించటానికి ముందునుండి రచనలు చేస్తున్న ఆనంద్ తన నటజీవితానికి మెరుగులు పెట్టుకుంటూనే శతాధిక కవితల్ని రాశాడు.

ఆరోజు ఆనంద్ భార్య సంవత్సరీకం. నిన్నటిదాక తనతో కలసిమెలసి ఉన్నతన బహిఃప్రాణం, తనను ఒంటరిచేసి అప్పుడే పన్నెండు మాసాలు గడిచిపోయాయి.

ఆనంద్ కుటుంబ సభ్యులు, అభిమానులు, సాహిత్యకారులు కలసి శాంతికి ఇష్టమైన సాహితీ సభను నిర్వహిస్తున్నారు. ఆసభలో ఆనంద్ రాసిన కవితాసంపుటిని ఆవిష్కరించడానికి ఏర్పాట్లను పూర్తిచేశారు. ఆనంద్ దత్తపుత్రుడు డా. సతీష్ ముందుండి ఈకార్యక్రామానికి కావలసిన పనులన్నింటిని నిర్వహిస్తున్నాడు. సినీపరిశ్రమలోని ఆనంద్ మిత్రులలో చాలామందికి అతను కవితలు రాస్తాడని తెలియని కారణంగా, వారిని ఆశ్చర్యపరచడానికి వారందరికి ఆహ్వానం పంపించారు.

ఆహ్వానితులందరు ఒక్కొక్కరుగా సభకు వస్తున్నారు. ఆనంద్‌కు లోలోపల చాలాదిగులుగాఉన్నా, తన జీవిత భాగస్వామి అయిన శాంతి కోరికని తెలిసి లేని సంతోషం నటిస్తున్నాడు. రమణి, నిత్యానందం, రామశాస్త్రి మొదలైన సినీకవులు, ఆనంద్ ఇద్దరు కూతుళ్ళు, అల్లుళ్ళు, ఇంట్లో తన భార్యకు ఎనలేని సేవలనందించిన భవాని, డా. సతీష్ వచ్చి ఆహ్వానితుల సీట్లలో ఆశీనులయ్యారు. ఆనంద్ అభిమానులు, సహనటులు అతని సాహిత్యం ఏస్థాయిలో ఉంటుందో తెలుసుకోవాలనే ఉత్సుకతతో వేచి చూస్తున్నారు. సభాస్థలికి చుట్టుపక్కల ఉన్న చెట్లవల్ల వచ్చే చల్లని గాలి ఆ వేసవి సాయంత్రం ఎండవేడిని తెలియనివ్వటం లేదు. కవుల అంతరంగావిష్కరణలతో ప్రసరితమైన వెలుగులు సంధ్యాచీకట్లను పారద్రోలుతున్నాయి.

కాసేపటికే వచ్చిన ఆహుతులతో సభా ప్రాంగణమంతా నిండిపోయింది. సాహిత్యంలో లబ్ధప్రతిష్టితులైన "కిరీటి" గారిని, సినీకవులైన "రమణి", "నిత్యానందం" గార్లను, ఆ వృద్ధాశ్రమంలో అందరికంటే వయస్సులో పెద్ద వారైన రచయిత్రి "స్వరాజ్యం" గారిని ఆనంద్‌తో పాటుగా వేదికపైకి ఆహ్వానించారు.

తొలిపలుకులను అందిస్తున్న "స్వరాజ్యం" గారు ఈ ఆశ్రమం మిగిలిన వాటితో పోలిస్తే ఏవిధంగా భిన్నమైనదో వివరిస్తూ, "ఇది ఒక సాహితీ వనం లాంటిదని, ఇక్కడ ఎప్పుడూ జరిగే సాహితీ చర్చలతోను, ఉద్యమకారుల జీవితం గురించి చేసే ప్రసంగాలతోనూ వర్ధమాన రచయితలకు మార్గదర్శకంగా నిలుస్తూ 'సరస్వతీ మందిరాన్ని' తలపింపచేస్తుంది" అని చెప్పారు.

"ఆనంద్‌గారి సహధర్మచారిణి అయిన శాంతిగారు ధన్యురాలని ఆయన అంతరంగమథనాన్ని గుర్తించి, తోడ్పాటునందించి ఆయనలోని కవిని ఈరోజు సంఘానికి ఇలా పరిచయంచేయటం నిజంగా చాలా గొప్ప విషయమని, భౌతికంగా మనకు దూరమైన ఆమెకు ఈపుస్తకావిష్కరణ కార్యక్రమంతో మనశ్శాంతి కలుగుతుంది" అంటూ రమణిగారు,

"అతని మదిలో కదలాడే భావాలను, తన హృదితో ముందుగా పసిగట్టి

పెదవి దాటని పదాల కూర్పులకు, కనుల కుంచెతో రంగులద్ది

తన మనసునే మందిరంగా మార్చి, ఆ కవిత్వానికి హారతిపట్టిన

ఆఅపురూప జీవనసహచరి శాంతిగారికి ఈనాటి సభ నిజమైన పుష్పాంజలి"

"మనిషి మనసులో వినయం ఎంతగా ఎదిగితే జీవితంలో అంత ఉన్నతుడౌతాడు" అన్నదానికి ఆనంద్ జీవితాన్ని ఒక ఉదాహరణగా వివరిస్తూ, కవితాత్మకంగా తన ప్రసంగాన్ని ముగించారు.

"మనమంతా చీరలడిగేవారిని చూశాం, మణిమాణిక్యాలనడిగేవారిని చూశాం, పొలాలు, ఇళ్ళస్థలాలనడిగే వారిని చూశాం, విహార యాత్రలకు తీసుకెళ్ళమనే వారిని చూశాం, అడిగినవివ్వకుంటే అలిగే వారిని చూశాం, ఆ అలుకలు తీర్చలేక నలిగిపోయే అభాగ్యులను చూశాం." కానీ శాంతిగారు "అతని నటనను చూసింది, అబ్బే అది ఓ పరిధిలోనేనంది. అతనిలోని కవిని గాంచింది, ఆ మదిలోని రసానుభూతిని తాననుభవించింది. ఆమనిషిని విశ్వమంతటికి వెలుగునుపంచే రవిగా మార్చింది. ఈ రోజు జరిగే పుస్తకావిష్కరణ ఆ అపురూప కవి, ఆమెకందించే ప్రేమపూర్వక శ్రద్ధాంజలి" అంటూ నిత్యానందంగారు సభను ఉత్తేజపరిచారు.

ఆత్మీయ అతిథి కిరీటిగారు మాట్లాడుతూ "నావయస్సు, ఆనంద్ వయస్సు దాదాపుగా ఒక్కటే, కానీ తనలోని సృజనాత్మకతతో నాకంటే చిన్నవాడిలా కనిపిస్తాడు. భార్య పక్షవాతంతో గత పదేళ్ళనుండి వీల్ చైర్ కే పరిమితమైనా, అతనింటికి ఎవరు ఏవేళలో వెళ్ళి పలకరించినా ఆ పెదవుల చిరునవ్వు మాయదు, ఆ హృదయ నిర్మలత్వం దాగదు. హుందాగా, నిబ్బరంగా ఎంతో ఆప్యాయంగా మాట్లాడతాడు. సినిమా కబుర్లు అడుగుతాడు.

తనకు సినిమాజీవిగాకాక కవిగా బ్రతకటమే ఇష్టమని, సినిమా అంటే భార్యను పనివారిదగ్గర వదలి షూటింగ్‌లకు వెళ్ళాల్సి వస్తుందని, అప్పుడామెకు తాను ఒంటరిననే బాధ కలుగుతుందని, ఆలోచనలతో ఇంకా ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటుందని, అదే కవితారంగమైతే ఆమెకెదురుగా కూర్చుని అమెను చూసుకుంటూ రాసుకోవచ్చని, ఆ రాసినదానికి ఆమెనే ప్రథమ శ్రోతగా/ విమర్శకురాలిగా చేయవచ్చని చెప్పేవాడు. వారి అన్యోన్యతకు తాను ఎంతగానో ముగ్ధుణ్ణయ్యే వాణ్ణి" అన్నారు.

"ఇలాంటి జంటను నేనెక్కడా చూడలేదింతవరకు" అని ఎప్పుడూ అనుకునేవాణ్ణి. అట్లాంటి బంధాన్ని విడదీసిన ఆ భగవంతుడు తాను పెట్టిన పరీక్షకు ఆనంద్ నిలబడగలడా? లేదా? అని తలచాడు కాబోలు.

ఆనంద్ మదిలోనే కొలువైన శాంతిగారు మమతల కవితా కన్యగా వెల్లుబికి "నేను వారి వెంటే ఉన్నాను" అని ఆ భగవంతునికి బదులిచ్చారు. అదే భగవంతుని గురించి ఆనంద్ తన కవితలో ఆ పరమాత్మ మానవునికన్నా ఎందుకు భిన్నమైనవాడో వర్ణిస్తూ:

"మనిషి సృజనతతో శిల శిల్పంగా మారి గుడిలోని దైవమైనాడు
అబలలు, నిస్సహాయులు కార్చే కన్నీటిని
కళ్ళప్పగించి చూస్తూ మౌనంగా ఉండిపోయాడు.
నీచేతిలో ప్రాణం పోసుకుని జన్మమెత్తిన మానవుడు
మానవత్వం నింపుకొని అక్షరాయుధంతో
వారి పక్షాన పోరాడే వీరుడైనాడు.
వీరిలో ఎవరు దేవుడు? ఎవరు జీవుడు?
చలనములేని గుడిలోని రాతి శిల్పమా?
కరుణార్ధతలను తనువెల్లా నింపుకున్న మానవుడా?
దైవానికున్న మహిమ అర్ధంకాలేదా?"

ఇంతకన్నా అద్భుతంగా ఉన్న కవితలనెన్నింటినో ఈ పుస్తకంలో విరచించాడు ఆనంద్. ఈ పుస్తకం పేరు ఎమిటో?, దాని సార్ధకత ఏమిటో? మనం ఆనంద్ మాటలలోనే విందాం" అంటూ ముగించారు.

పుస్తకావిష్కరణకు ముందుగానే ఆనంద్‌ను మాట్లాడమని అంతా అడగటంతో గొంతు సవరించుకున్నాడు. ఓ సారి వేదికకు ఒక ప్రక్కగా పూలమాలల్లో చిరునగవులు ఒలకబోస్తున్న శాంతి మోమును చూస్తూ, నాభార్య శాంతికి నా కవితలంటే చాలా ఇష్టం. ఇందాక కిరీటిగారు చెప్పినట్లుగా నా ప్రతి కవితకు మొదటి పాఠకురాలు ఆమె. తనకు పక్షవాతం వచ్చి మంచానికే పరిమితమైన తరువాత ఇంకా ఎక్కువగా రచనలు చేయమని గొడవచేసేది.

నాకు నారచనలను ముద్రించుకొని చూసుకోవాలనే కోరిక లేకపోవటంతో, శాంతి ఎద్దైనా అలాంటి ప్రస్తావన తెచ్చినా వద్దంటూ వారించేవాడిని. కానీ నాకవితలను ముద్రించి పుస్తకం రూపంలో చూడాలన్నది తన కోరికగా, తన చివరి రోజు నాకు రాసిన ఉత్తరంలో రాసుకుంది. దానిని నిజంచేయటానికి నేను చేసిన ప్రయత్నాలకు ఎంతగానో సహకరించి ఈ రోజు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా తీర్చిదిద్దిన నా కుమారుడు డా. సతీష్ కు అనేక దీవెనలు.

అలాగే మాఅమ్మాయిలు "నాన్నగారూ! మీరు మాకు ఒక సెలబ్రెటీ గానే మాచిన్నప్పటి నుండి తెలుసు. మా పెళ్ళిళ్ళయ్యాక కూడా మీరు అప్పుడప్పుడూ సినిమాలలో నటించేవారు. కానీ మా పిల్లలు వచ్చేటప్పటికి మీరు పూర్తిగా నటనకు దూరమయ్యారు. ఇంటికే పరిమితమయ్యారు. ఇప్పుడిక గతాన్ని విస్మరించండి. ప్రతిక్షణాన్నీ ఆనందించండి. చేస్తున్న పనిలో ఆనందాన్ని అన్వేషించటమే అద్భుత భావన. అమ్మ చాలా మంచి పని చేసి మీలోని కవిని ఈవిధంగా వెలుగులోకి తెచ్చింది" అని చాలా ఆనంద పడ్డారు.

నా 'శాంతి'కే అంకితమిచ్చిన ఈకవితా సంపుటికి "నివాళి" అని పేరు పెట్టాను.

"చెలివై, చెలియవై, చెలిమిని చెలియలకట్ట దాటించిన నీవు

నా బిడ్డలపాలిట కల్పతరువువై, అర్ధాంగి అన్న పదానికి పరమార్ధాన్నందించిన నీవు

నా ఇంటి శాంతివై, నా కంటి వెలుగుల కలిమివై, నా మనోమందిరాన నిరంతర జ్యోతివై వెలిగే నీవు

నా మనోభావనలనే గీతాలుగా కూర్చి, తుదికోరికంటూ నటుడనైన నన్ను కవిగా మార్చి

జన జీవితాల దరి జేర్చిన ఆదర్శనారివైన నీవు అందుకోనుమా నా అశ్రునివాళి"

అంటూ కన్నీరు గొంతు కడ్డుపడగా పలుకురాక మాటలనాపివేశాడు.

ముందు వరుసలో కూర్చుని కార్యక్రమాన్ని చూస్తున్న డా. సతీష్ కు దుఃఖం వస్తోంది. మంచినీళ్ళు తాగాలనే నెపంతో లోపలికెళ్ళి, ఉబికి వస్తున్న కన్నీటిని దాచుకోలేక పోయాడు. ఆనంద్ శాంతి దంపతులతో తన తొలి కలయిక, వారితో ఏర్పడిన బంధం తాలుకు మధురస్మృతులు మనసు పుటలలోని జ్ఞాపకాల దొంతరల నుండి ఒక్కొక్కటిగా కళ్ళ ముందు సాక్షాత్కారమౌతున్నాయి.

సతీష్, ఓ అనాధాశ్రమంలో ఉండి ఎనిమిదవ తరగతి చదువుకుంటున్న రోజులవి. ఆశ్రమానికి అప్పుడప్పుడు పెద్దపెద్ద వాళ్ళు వచ్చి తమ పిల్లల పుట్టినరోజులనో, పెళ్ళిరోజులనో బట్టలు, స్వీట్లు పంచుతూండేవారు. ఓ రోజు ఆశ్రమం మేనేజరు గారు పిల్లలినందరిని పిలిచి "సాయంత్రం మీరంతా స్కూలునుండి రాగానే చక్కగ తయారై ఉండండి. మీకోసం పెద్దవాళ్ళొస్తున్నారు. వారికి నమస్కరించండి. వారు ఏమైనా అడిగితే చక్కగా జవాబులు చెప్పండి. అల్లరి, గోల చేయవద్దు" అని చెప్పారు.

విషయం తెలుసుకున్న పిల్లలందరికి చాలా ఆనందం కలిగింది. ఇలాంటి సందర్భాలు తమకు పండుగతో సమానమే కదా. "వచ్చినవారిచ్చే బహుమతులు, మంచి భోజనం తమకు చాలా కాలం గుర్తుండిపోతాయి" అనుకున్నారు.

సతీష్ తన స్నేహితునితో, "ఒరే రాజు! భోజనానిదేముందిరా! అమ్మానాన్నలుంటే మనం కోరినంత చదువు చెప్పించేవారు. ఇప్పుడదిలేదుగా, ఆ కోరికనెవరు తీర్చుతారు? ఇప్పటి ఆనందం కొంత సమయమే ఉంటుంది" అని నిర్లిప్తంగా అన్నాడు.

రాజు "ఒరేయ్ సతీష్! నీకేమో చదువంటే బాగా ఇష్టం కాబట్టి అలా అంటున్నావు. ప్రతి తరగతిలోను మంచి మార్కులను తెచ్చుకుంటున్నావు. నిన్ను పెద్ద చదువులెవరు చదివిస్తారనే కదా నీ బాధ? మరి అలాంటి ఆశలనెందుకురా పెట్టుకుంటావు? కన్నవాళ్ళు ఎవరో కూడా తెలియని అనాధలం మనం. ఆశ్రమం వాళ్ళు దయతలచి వేళకు ఇంత తిండి పెట్టి స్కూలుకు కూడా పంపిస్తున్నారు. ఇదే మనకు చాలా అదృష్టంగా భావించాలి. అనవసరమైన కలలు కనకు, కోరికలు పెంచుకోవద్దు. 'పెద్దల ఆశ్రయంలో ఉన్న అసమర్ధుడు కూడా శోభిస్తాడు. ఇక సమర్ధుడవైన నీకు తప్పక మంచే జరుగుతుంది.' బెంగపడకు, ప్రస్తుతానికి స్కూలుకు టైమౌతోంది పదరా" అంటూ ముందుకు కదిలాడు.

"రాజు, నాకు ధైర్యం చెప్పాడా? లేక నా ఆశలపై నీళ్ళు చల్లాడా? ఏదిఏమైనా ఆ పైనున్నవాడు ఏదో దారి చూపక మానడు" అనుకుంటూ స్కూలుకు బయలుదేరాడు ఆశావహదృష్టితో సతీష్.

ఆ సాయంత్రం అనాధాశ్రమం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. పిల్లలందరికీ మంచి బహుమతులతోపాటు

విందుభోజనం లభిస్తుందన్న కోరికయితే, మేనేజరుగారికి ఆవచ్చినవారు ఏదైన పెద్ద మొత్తంలో విరాళం ఇస్తారేమోనన్న ఆశతోనూ ఆనందంగా ఉన్నారు. ఉన్నవాటిలో మంచి బట్టలను వేసుకుని శుభ్రంగా తయారై కూర్చున్నారు పిల్లలందరు. ఏడుగంటలకు ఓ ఖరీదైన కారు వచ్చి ఆశ్రమం ముందు ఆగింది. అందులోనుండి ఓ జంట దిగారు. వారి వెనుకగా వచ్చిన కారునుండి దిగిన ఇద్దరు వ్యక్తులు అయిదారు అట్టపెట్టెలను దించారు. ఆ పెట్టెలలో పిల్లలకు కావలసిన దుస్తులు, దుప్పట్లు, చలికోట్లు ఉన్నాయి. పిల్లలను ప్రార్ధనా మందిరంలో సమావేశపరిచి, మేనేజరుగారు వచ్చిన వారిని లోపలకు సాదరంగా అహ్వానించి, పిల్లలకు ఆనంద్, శాంతిలను పరిచయం చేశారు. పిల్లలందరు తమతమ పేర్లతో వచ్చిన అతిధులకు స్వపరిచయం చేసుకున్నారు.

“మాపిల్లలందరిలోను సతీష్ చదువులో ముందుంటాడు, రాత్రివేళల్లో ఇక్కడ చదువులో వెనుకపడ్డవారిని దగ్గరుండి చదివిస్తాడు” అని సతీష్ గురించి ప్రత్యేకంగా చెప్పారు మేనేజరుగారు. సతీష్ ఆనంద్ వైపు తలెత్తి చూసి నమస్కారం చేశాడు.

“ఏం బాబు! నిన్ను పై చదువులు చదివిస్తే ఏరంగమంటే నీకు ఇష్టం? ఏచదువులు చదువుతావు?” అని అడిగాడు ఆనంద్.

ఆనందం తరుముకురాగా సతీష్ వెంటనే “డాక్టర్ కోర్స్ చదువుతాను సార్” అంటూ ఉత్సాహంగా చెప్పాడు.

రాజు లేచి “సార్! మేము ప్రతి రోజూ ఎవరైనా మీలాంటి పెద్దవాళ్ళు వచ్చి మాపై జాలిపడి ఏ స్వీట్సో, మంచి భోజనమో పెడతారన్న చిన్న ఆశ పడుతూంటే, వీడేమో ఎవరైనా తనను పెద్ద చదువులు చదివిస్తారేమోనన్న ఊహల్లో విహరిస్తూ ఉంటాడు. ఇక్కడకెవరొచ్చినా తమ పెళ్ళిరోజునో, వారి పిల్లల పుట్టినరోజునో జరుపుకుని, వారికి తోచిన బహుమతులను మాకిచ్చి వెడుతూంటారు సార్! మీలాగా ఇంతవరకు మమ్మల్ని ప్రశ్నలడిగిన వారు ఎవరూ లేరు. అందుకే సతీష్ మీతో తన చదువు గురించి ధైర్యంగా మాట్లాడాడు” అన్నాడు.

ఆ మాటలను విన్న శాంతికి కళ్ళవెంట నీళ్ళొచ్చాయి. ఆనంద్ ఆమె మనోభావాన్ని గ్రహించాడు. మేనేజరుగారు, “మీరు అనుమతిస్తే, పిల్లలందరిని ఈరోజు మా గెస్ట్‌హౌస్‌కు తీసుకెడతాం. వాతావరణం మారితే వాళ్ళకి మానసిక ప్రశాంతత దొరుకుతుంది కదా ” అని అన్నాడు.

వీళ్ళు మాట్లాడుకుంటున్న సమయానికి ఓ మిని బస్ వచ్చింది. పిల్లలనందరిని ఆయా దగ్గరుండి ఆ బస్ ఎక్కించింది. మేనేజరుగారు, ఆయా, వంటమనిషి కూడా బస్ ఎక్కారు.

ఆనంద్‌కు ఆ పట్టణంలో పెద్దపెద్ద నటులు, నిర్మాతలు, దర్శకులు వచ్చి అతనితో కలసి కథా చర్చలలో పాల్గొనేందుకు వీలుగా ఒక పెద్ద ఫాంహౌస్ ఉంది. అక్కడికే ఇప్పుడు పిల్లలను తీసుకువెడుతున్నాడు. పెద్ద ఆవరణలో గులాబి, చేమంతి పూవులు, మల్లెతీగలు, ఇతరపూల మొక్కలు వచ్చినవారికి స్వాగతం పలుకుతున్నట్లుగా ఉన్నాయి. లంకంత ఇంటిలో అన్ని వస్తువులను చక్కగా అమర్చిపెట్టారు. గోడలకు ఆనంద్ వేసిన సినిమాలలోని స్టిల్ ఫొటోలు వున్నాయి. ముందుగానే ఏర్పాట్లను చేసి వుంచారు కాబట్టి వచ్చిన కొంతసేపటికే పిల్లలంతా భోజనం చేసివచ్చి హాలులో నిశ్శబ్దంగా కూర్చున్నారు.

ఆనంద్ మేనేజరుగారిని “మీ ఆశ్రమం నుండి ఒక పిల్లవాడిని తీసుకొచ్చి అతనికి కావలసిన సౌకర్యాలనన్నిటిని సమకూర్చి, తగిన విద్యవకాశాలను కల్పించి, అతనికి మంచి భవిష్యత్తును ఏర్పరచాలని మా దంపతుల ఉద్దేశ్యం. అందుకు అవసరమయ్యే ఖర్చునంతటిని నేను భరిస్తాను. నేను గమనించినంతవరకు సతీష్‌ను ఆవిధంగా తీసుకోవాలనిపించింది. అతని తరువు వారెవరైనా ఉన్నారా అడగటానికి? అందుకు మీ ఆశ్రమ నిబంధనలు ఒప్పుకుంటాయా? అని అడిగాడు.

దానికి మేనేజరుగారు “అంతకంటే మా ఆశ్రమానికి కావలసింది ఏముంటుంది సార్! అయితే మా కమిటీ మెంబెర్స్‌తో మాట్లాడి మీకు ఏ విషయము చెపుతాను. సతీష్ తరుపున మాట్లాడటానికి ఎవ్వరు లేరు” అని చెప్పాడు.

ఆనంద్ పిల్లలతో, “ఒకవేళ సతీష్‌ను నేను తీసుకు వెళితే మీకు ఇబ్బందిలేకుండా పాఠాలను చెప్పటానికి ఒక ట్యూటర్‌ను నియమిస్తాను. మీ అందరిని సతీష్ మిస్ కాకుండా నెలకు ఒకటిరెండుసార్లు మీ ఆశ్రమానికి వచ్చి మిమ్మల్ని కలుస్తాడు” అని చెప్పాడు. “సతీష్ ఇందుకు నీకు ఇష్టమేనా?” అని అడిగాడు.

సంతోషంగా ఆనంద్ ప్రతిపాదనను అంగీకరించిన సతీష్‌కు ఒక్కసారిగా దుఃఖం పెల్లుబికింది. నాకు అమ్మానాన్నలు దొరికారు, మరి మిగిలిన వారి పరిస్థితి ఎప్పుడు బాగు పడుతుందో? అని ఆ చిన్ని మనసు ఆలోచిస్తోంది. కాసేపు అక్కడ గడిపిన పిల్లలను తీసుకుని మేనేజరుగారు ఆనంద్‌తో “రేపు మీకు ఏవిషయం చెపుతాను” అని అతని దగ్గర సెలవు తీసుకొని తిరిగి ఆశ్రమానికి వచ్చారు.

మరునాడు కూతుళ్ళను, అల్లుళ్ళను, వియ్యాలవారిని ఇంటికి పిలిచి తాము చేస్తున్న పని గురించి వివరంగా చెప్పారు ఆనంద్ దంపతులు.

“అవసరం ఉన్నవారికి సేవ, సహాయం చేసేవారే తమ జీవితంలో ఎక్కువగా ఆనందాన్ని అనుభవిస్తారు. మేమంతా చేయలేని కార్యాన్ని మీరు చేయటానికి ముందుకొచ్చారు, ఆశయాలను కేవలం మాటలకే పరిమితం చేయక కార్యరూపంలోకి తేవటానికి చాలా ధైర్యం, మనోసంకల్పం కావాలి. భగవంతుడు మీకు ఆరెంటినీ ఇచ్చాడు. ఆర్థికంగా మీకు ఇబ్బందిలేదు. మీరుచేసే ఈ మంచి పనికి మేమంతా మీ వెనుకనే ఉంటాం” అంటూ ప్రోత్సహించారు.

ఆ సాయంత్రం మేనేజరు నుండి సమాచారం అందుకున్న ఆనంద్ ఆశ్రమానికి వచ్చి, వారికి అవసరమైన కాగితాలపై సంతకాలుచేసి, ఆశ్రమ నిర్వహణకుగాను లక్ష రూపాయిలను విరాళంగా ఇచ్చాడు. డానికి ఆశ్రమం నిర్వాహకులు చాలా సంతోషించారు. సతీష్‌ను తీసుకొని ఇంటికి వస్తున్న దారిలోనే అతనికి మంచి డ్రస్సులు, బూట్లు, మొదలైనవి కొన్నాడు.

ఇంటికి రాగానే శాంతి, సతీష్‌కు దిష్టి తీసి హారతినిచ్చి చెయ్యిపట్టుకుని లోపలకు తీసుకెళ్ళింది. ఇంల్లంతటిని చూసిన సతీష్ శాంతితో “అమ్మా! ఇంత ఇంటిలో మీరిద్దరేనా ఉండేది? మీకు భయం వెయ్యదా?” అని అమాయకంగా అడిగాడు.

“నీకు ఇద్దరు అక్కలున్నారు. వాళ్ళకు పెళ్ళిళ్ళు చేసి పంపించేశాము. ఇకనుండి ఇది నీ రూం. ఇక్కడ వుండి హాయిగా నీవు చదివినంతగా చదువుకో, స్నానం చేసి వస్తే ముగ్గురంకలసి భోజనం చేద్దాం” అంటూ వంటగదిలోకి వెళ్ళింది శాంతి.

సతీష్‌కు ఇదంతా ఒక కలలాగా అనిపిస్తోంది. బయిటి ప్రపంచంలో ఇంత మంచి వాళ్ళు ఉంటారా? ముక్కు, ముఖం

తెలియని నన్ను తీసుకొచ్చి పెంచుకోవటం, చదివిస్తాననటం, ఇదంతా పైనున్న దేవుని మాయగా అనిపించింది. భోజనాలైన తరువాత ఆరాత్రి పడుకున్న సతీష్‌కు తానో పెద్ద డాక్టర్ అయినట్లు, హాస్పటల్‌లో బిజీగా ఉన్నట్లుగా కలలు వచ్చాయి.

శాంతి భర్త దగ్గరకొచ్చి "మనం ఈ సతీష్‌ను ప్రయోజకుణ్ణి చేయాలని తీసుకొచ్చాం. బాబు మెడిసిన్ చదువుతాననంటున్నాడు. మరి అందుకు చాలా ఖర్చు అవుతుందేమో కదా" అని సందిగ్ధంగా ఆగింది.

"అందుకు సిద్ధపడేకదా మనం బాబును తీసుకొచ్చింది. ఇప్పుడా ఆలోచన ఎందుకు? నీ మాటే నా బాటగా, ఇక అతని భవిష్యత్తుకు భరోసానిస్తూ అండగా ఉందాం" అన్నాడు ఆనంద్.

కాల చక్రంలో మార్పులు శరవేగంతో జరిగిపోతాయి. "పూలలోని సువాసన, మనిషిలోని ప్రతిభ ఎంత దాచినా దాగవు" అంటారు. అలాగే సతీష్ లోని విద్యాతృష్ణ అతనిని పురోగతిలోకి నడిపి, అనుకున్నదానికంటే ముందుగానే ఒక మంచి ప్రావీణ్యమున్న వైద్యునిగా నిలిపింది.

ఆనంద్‌కు తెలిసినవారి అమ్మాయితో సతీష్ పెళ్ళిజరిగింది. హాస్పటల్‌కు దగ్గరగా ఉన్న గేటెడ్ కమ్యూనిటీ లోని ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. కానీ సతీష్ మనసంతా ఆనంద్, శాంతిల చుట్టునే తిరుగుతూ ఉంటుంది. ప్రతి సెలవు రోజున బ్రేక్‌ఫాస్ట్‌కో, లంచ్‌కో వచ్చి ఇద్దరికి మెడికల్ చెకప్ చేసి అవసరమైన మందులను ఇచ్చి వెళ్ళున్నాడు.

ఆనంద్‌కు వయసు రావటం చేతను, కొత్తవారు రావటంతోను సినిమాలలో అవకాశాలు తగ్గాయి. అప్పుడప్పుడు గెస్ట్ రోల్స్‌ను వేస్తున్నాడు. అయితే ఆర్థికంగా ఆకుటుంబానికి వెలితి లేదు. ఓ రోజు శాంతికి పక్షవాతం వచ్చి పడిపోయింది. సతీష్ చేయని వైద్యం లేదు. తనకు తెలిసిన స్పెషలిస్ట్‌లందరి దగ్గరకు తీసుకువెళ్ళాడు. కాని లాభం లేక పోయింది. ఎడమ కాలు, చెయ్యి చచ్చుబడిపోయాయి. శతవిధాలుగా ప్రయత్నించినా లేచి నడవలేకపోయింది. అప్పటినుండి వీల్ ఛైర్ కే పరిమితమై పోయింది.

తనకు తెలిసిన పేదింటి అమ్మాయి భవాని ని, శాంతికి సహాయంగా ఉండటానికి నియమించాడు ఆనంద్. వచ్చిన కొన్ని రోజులకే భవాని ఆ ఇంటిలోని మనిషైపోయింది. భవాని కేవలం శాంతికి సంబంధించిన పనులను మాత్రమే చేస్తూండటంవల్ల ఆమెకు ఖాళీ సమయం ఎక్కువగానే ఉండేది. దానిని సద్వినియోగం చేసుకోమని చెప్తూ, ఆమెతో ప్రయివేట్‌గా డిగ్రీ పరీక్షలను రాయించాడు ఆనంద్. అతని సహాయం వల్ల మంచి మార్కులతో భవాని ఆ పరీక్షలలో ఉత్తీర్ణురాలైంది.

ఆ తరువాత తనకున్న పలుకుబడితో మంచి ఉద్యోగం కూడా ఇప్పించి ఆమె భవిష్యత్తుకు భద్రత కల్పించాడు. ఆ ఉద్యోగంలో జేరటానికి వెళ్ళేరోజు భవాని పడిన బాధ వర్ణనాతీతం. సార్, నేను చేసే పనులు మీకు నచ్చటం లేదా? నేను వెళ్ళిపోతే అమ్మగారికి కావలసిన పనులన్నింటినీ ఎవరు చేస్తారు? అంటూ కన్నీరు పెట్టుకుంది.

శాంతి ఆమెనోదార్చుతూ "నీవు కూడా నా కూతురులాంటి దానివేనమ్మా! చక్కగా నీకు చదువు వచ్చి మంచి ఉద్యోగం కూడా వచ్చింది. నా కూతుళ్ళే ఈ పరిస్థితుల్లో ఉంటే పెళ్ళి చేసి పంపించమా? ఎల్లకాలం ఈ అమ్మకు సేవ చేస్తూ ఉండమంటామా చెప్పు? ఉద్యోగంలో జేరితే నీకు గౌరవం వస్తుంది, చక్కని సంబంధాలు వస్తాయని మా ఇద్దరి ఆలోచన. మా మాటను నిలబెట్టు" అని సర్ది చెప్పి పంపించింది.

భవాని వెళ్ళిన తరువాత మరివేరెవరిని పనిలోకి తీసుకోలేదు. ఆనంద్ అంతా తానై ఆమెకు అన్ని సమకూరుస్తున్నాడు. ఇంటికే పరిమితమైపోయి శాంతిని వదిలి ఎక్కడికి వెళ్ళటంలేదు. అది శాంతికి వేదనగా మారింది.

అతనిలోని కళాకారుణ్ణి తన సేవలకోసం వాడుకుంటూ అతనిలోని సృజనాత్మకతను ఎదగనీయటంలేదన్నది ఆమె బాధకు కారణమైంది. వేరే ఏవిధమైన ఆలోచనలనేవి లేకుండా నిరంతరం తన సేవలోనే నిమగ్నమైన ఆనంద్‌తో "నాకంటే పెద్ద వారైన మీకు పరిచర్యలను చేయాల్సిన నేను ఈవిధంగా మీతో నా పనులను చేయించుకోవటానికి నాకు చాలా బాధగాను, సిగ్గుగాను, గిల్టీగాను ఉంటోందండి" అనేది శాంతి.

"ఇంట్లో బాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి అయ్యే మీకు విశ్రాంతినిచ్చి, మీమనస్సులో వికసించిన కవితా కుసుమాలను గుదిగుచ్చి మాలలుగా చేసి ఆఅమ్మవారి పాదాల ముందుంచాలన్న నాకోరికను ఈజబ్బు అధఃపాతాళంలోకి తొక్కేసింది. భవాని వెళ్ళాక తిరిగి ఒక అమ్మాయిని చూడమంటే మీరు వినరు. మీకు కాస్త తీరిక దొరుకుతుందంటే నీకేమి కావాలన్న నేనే చేసి పెడతానంటారు" అని దిగులుగా చెపుతున్న భార్య మాటలకు తన చిరునవ్వే సమాధానంగా ఇచ్చేవాడు ఆనంద్.

"మీలోని భావాలకు అక్షర రూపమిస్తే గొప్ప రచనలు వస్తాయి, కానీ నా సపర్యలతో మీకసలు సమయమెక్కడ దొరుకుతోంది? సభలకు పిలుస్తూంటే నన్ను వదిలి బయటకెళ్ళేది లేదంటారు. ఆఖరికి పిల్లల దగ్గరికెళ్ళి రమ్మన్నా వినరు" అనే శాంతి మాటలకు "నాకు అందరికన్నా నీతోడే ముఖ్యం" అనేవాడు ఆనంద్.

"నీవు చిన్న వయస్సులో కాపురానికొచ్చావు. నేను సినిమాలంటూ రాత్రి పగలు షూటింగ్‌లలో బిజీగా గడిపితే నీవు పిల్లలతో ఒంటరిగా ఉండేదానివి. ఆతరువాత పిల్లల పెంపకంతో, వాళ్ళ చదువులతో, పెళ్ళిళ్ళు, పురుళ్ళతో నీవు కూడా క్షణం తీరిక లేకుండా ఉండేదానివి. ఇన్నాళ్ళకు నీకు నాకు మాట్లాడుకోవటానికి సమయం దొరికింది. విధివశాత్తు నీకు అనారోగ్యం వచ్చింది. అదే నాకు వస్తే నువ్విలా అనేదానివా? నన్నొదిలి ఎక్కడికైనా వెళ్ళేదానివా? ఇంతకు ముందంతా నీవేకదా నాకు, పిల్లలకు సేవ చేసింది. నీకు అవసరమైన ఈ సందర్భంలోనైనా నన్ను కాస్త నీకు తోడుగా ఉండనియ్యి" అని చెప్పేవాడు ఆనంద్.

అతని మాటలకు శాంతికి కాస్త గర్వమేసింది. అంత ఉన్నతుడైన భర్త నిచ్చినందులకు మనసులోనే ఆదేవునికి ధన్యవాదాలనర్పించింది. ఆనంద్‌కు ఏమి బదులియ్యాలో తోచలేదు. కానీ తన బాధ మాత్రం తగ్గలేదు. ఆనంద్‌తో ఇప్పటిదాకా రాసిన కవితలను అన్నింటినీ తన మంచం దగ్గర పెట్టమని చెప్పింది.

ఆరాత్రి ఆనంద్ పడుకున్నాక సతీష్‌కు ఫోన్‌చేసి మరునాడు వచ్చి కలవమని, ఒక ముఖ్యమైన విషయం గురించి మాట్లాడాలంది. ఒక్క చేత్తోనే ఆనంద్‌కు చిన్న లేఖ రాసింది. "శ్రీవారికి చివరి లేఖ.. అంటూ మొదలుపెట్టి మీ నట జీవితం ఎందరినో అలరించింది. మీకు కూడా తృప్తినిచ్చి ఉంటుంది. మిమ్మల్ని వెత్తుక్కుంటు వచ్చిన పలు పురస్కారాలే అందుకు నిదర్శనం. అయితే నేను గమనించింది మీలో ఒక్క నటుడే కాదు, ఓ జనహితం కోరే కవి కూడా దాగున్నాడు. ఇప్పుడు దొరికే విరామసమయంతో ఆ కవికి న్యాయంచేయండి.

మీలోని కవిని వెలుగులోనికి తీసుకురావాలనే నా ఆశకు మీరు బలమైన ఆధారంగా నిలబడండి. నటుడిగా మీరు కొన్ని పరిమితులకు లోబడి పని చేశారు. కానీ కవిగా మీ సృజనను ప్రదర్శించటానికి ఆకాశమే హద్దు. ఇది నేను గమనించిన సత్యం. కాదంటారా? మీరు సున్నిత మనస్కులు. సమాజంలోని అనేక సమస్యలపై బాధపడుతూ అద్భుతమైన కవితలను రాశారు. నా అనంతరం మీ కవితా ఝురి ఆగిపోకూడదు.

మిమ్మల్ని ఒక ఉత్తమ కవిగా చూడాలని నా కోరిక. మీకు దేవునిపై నమ్మకం లేదు, కానీ నాకుందిగా! ఆ సరస్వతీ మాతే ఇక మీకు తోడనుకోండి. నిరంతరంగా సాగే మీ అక్షర యజ్ఞం తోడునీడగా ఉండి మిమ్మల్ని కాపాడుతుంది. ఆమె దీవెనలతో గొప్ప కవిగా మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని నా కోరిక. నేను ప్రేమతో కోరే చివరి కోరికను మీరు తీర్చాలి.

నేనున్నంత కాలం నాతోడిదే మీ జీవితమన్నారు. మీరసలే అంతర్ముఖులు, మొహమాటస్థులు. మోముపై చిరునగవుతో ఆనందంగా ఉన్నట్లుగా అందరిని భ్రమింపజేస్తారు. ఒకవేళ నేనే దూరమైతే... దుఃఖం రాగా ఆపినట్లుంది, కానీ కాలమే ఆగి పోయింది.

ప్రపంచానికంతటికీ వెలుగునిచ్చేందుకు సిద్ధమైన ఆదిత్యుని తొలికిరణాలు ఆనంద్ జీవితానికి మాత్రం కారుచీకట్లను మిగిల్చాయి. శాంతి నిద్రలేవటంలేదని కంగారు పడ్డ ఆనంద్, సతీష్‌కు ఫోన్ చేయటం, అతను వచ్చి ఆమెను పరీక్షించి, అమ్మ మనకు శాశ్వతంగా దూరమైనదని చెప్పటం వెంటవెంటనే జరిగిపోయాయి.

ఆనంద్‌గారి కూతుళ్ళకు, బంధువులకు ఫోన్‌లో విషయం చెప్పి, జరగవలసిన ఏర్పాట్లను చేస్తున్న సతీష్‌కు శాంతి రాసిన లెటర్ కనిపించింది. దానిని ఆనంద్‌కు ఇచ్చాడు. ఆ లేఖచదివిన ఆనంద్ కన్నీరుమున్నీరవుతూ "సతీష్, అమ్మ ఆఖరి కోరిక ఏమిటో తెలిసిందిరా. నేను గొప్ప కవిని కావాలని అడిగిందిరా" అన్నాడు.

"ఔను సార్! నాతో కూడా ఎప్పుడూ ఆ విషయమే చెప్పేవారు. అందుకేనా ఇంత త్వర పడ్డారు. ఆమె మరణం ఆమె చేతులలోనే ఉందా? డాక్టర్ నైయ్యుండి కూడా నేను గమనించలేకపోయాను" అంటూ బాధపడ్డాడు.

శాంతి కోరిన ఆఖరి కోరిక ప్రకారం, ఆమె సంవత్సరీకాలకు ఆనంద్ గారి రచనలను కవితా సంపుటిగా పబ్లిష్ చేయటం, ఆ పుస్తకాన్ని ఆవిష్కరించి ఆమెకే అంకితమివ్వటం జరుగుతోంది.

సభికుల చప్పట్లు సతీష్ ను వాస్తవిక ప్రపంచంలోకి తెచ్చాయి. వేదికపై ఆనంద్‌ను పెద్దలు సన్మానిస్తున్నారు. వినువీధిలోకి చూస్తూ "అమ్మా! సార్ మీ కోరికను తీర్చారు కదా, మీరాశించినట్లుగానే సార్ ఇక ప్రజాకవిగా వెలుగొందుతారు. కళలు తోడుండగా మనిషెప్పుడూ ఒంటరికాడు. అవి మనతో బంధాలను పెంచుకుంటాయి అన్న సత్యాన్ని మీ మాటల ద్వారా తెలుసుకున్నాను" అనుకున్నాడు డా. సతీష్.

Balaji Flowers Usa

GENOMIC DIAGNOSTICS NA
FDA EUA authorized COVID-19 Diagnostic Test Kits.
(973) 801-5800 www.GenomicsNA.com

# ౨౦౨౨ దీపావళి సంబరాలు



# ౨౦౨౨ దీపావళి సంబరాలు









# ఆపన్నహస్తం

## రావుల కిరణ్మయి

గంగమ్మా ..! గంగమ్మా! మంచంలోనుండే  ముసలి అత్త పిలుస్తున్న వినిపించుకునే స్థితిలో లేక ఆలోచనల్లో మునిగిపోయి ఉంది గంగమ్మ.

బజారు మీదికి చూస్తూ ఇంటి ముందు గద్దె పై కూచున్న భార్యను గమనిస్తూనే బయటి నుండి వచ్చిన ఆమె భర్త కు గంగమ్మా! అన్న పిలుపు మళ్ళీ వినిపించింది.

గంగమ్మ లో ఎటువంటి కదలికా లేదు. కాళ్ళు చేతులు శుభ్రంగా కడుక్కొని లోపలికి  వెళ్ళి తల్లి మంచం దగ్గరికి చేరి,

ఏమిటవ్వా..? ఏమన్నా గావాల్నా..? అడిగిండు.

నాకేం వద్దురా..! గంగమ్మేది..?అంది.

అదా..! ఉందిలే, ఉత్తగనే బయటి గద్దె మీద కూసున్నట్టుంది.

పోనిలేరా. ఇంత దాకా దాని యెతంత నా తోనే చెప్పుకుంది. ఏం గాదులేవే! అన్నాను అయినా ఎందుకో అది బాగా భయంల వద్దదిరా. అందుకే పిలిసిన ఏం చేత్తాందని.

సరేలే, నే పిలుత్తా గని బువ్వ తిన్నవానే అవ్వ?

తిన్నరా, గంగమ్మ తినలే నువ్వూ అది తినుండ్రి. ఎడ్డి  పిల్ల కావ్య ఏం జేత్తాందిరా సూడు అని మల్ల తనే మిషను సప్పుడు ఇనవడ్తాంది గదా ఏం కుడుతాందో అన్నది.

మాటలు రాని చెవులు వినపడని తన బిడ్డ ఏం కుడుతుందో అని దగ్గరకు పోయి చూసిండు.

రంగు రంగుల మాస్కులు అందంగా కుడుతున్న బిడ్డ కావ్య తల మీద చెయ్యి వేసి బాగున్నయన్నట్టు మెచ్చుకున్నాడు సైగల ద్వారా,

సంబుర పడిపోయింది కావ్య.

మళ్ళీ అన్నం తిన్నావా? అని సైగ చేసాడు.

నేను తిన్నా, కని అమ్మ తిన్లేదని సైగ చేసింది కావ్య.

మధ్యాహ్నం రెండు గంటలు కావస్తున్నా ఇది ఇంకా తిన కుండా పట్ట పగలు బయట ఎందుకు కూచున్నట్టో అనుకుంట గంగమ్మ దగ్గరికి పోయి భుజం తట్టి పిలిచాడు.

నీకోసం చూత్తానయ్య. కాల్చేతులు కడుక్కో బువ్వ తిందాం

నేనచ్చి కాల్చేతులు కూడా కడిగిన అంటే దర్వాజలనే ఉన్నవ్ గని నేనచ్చింది చూల్లేదే ఇచ్చంత్రం గాకుంటే.

ఏందయ్యా! నువ్వొచ్చి చాన్సేపయిందా? అన్నది వడ్డించుకుంటూ.

ఔ.... గని నువ్వు గంతగనం చేసే ఆలోచన ఏంటిదే మరి?

తినవయ్య ముందు, తిన్నంక  మాట్లాడుకుందాం. అని ఇద్దరూ ప్రశాంతంగ భోజనం ముగించారు.

మళ్ళీ అడిగిండు. ఏందే నీ ఎత? అని.

ఎత గాకుంటే ఏమున్నదయ్య? కండ్లవడని ఇసప్పురుగు బయిటి దేశం నుండి తరుముకుస్తత్తాందని గౌర్నమెంటు అన్ని బందు వెట్టిచ్చే. పట్ట పగలే అర్ధరాత్రి లెక్కన ఒక్కరు గూడా తిరుగుత లేరయిరి. ఒగరింటికి ఒగరు పోవుడు, దగ్గరగా కూచొని మాట్లాడుడు సుత ఏది లేక పాయే. అన్నిటికంటే ముఖ్యంగా ఇల్లిల్లు తిరిగి గాజులమ్మేదాన్ని నా యాపారం మూలవడ్డట్టేగదా! పొద్దటీలి ఓ నాలుగిండ్లు మాపటీలి ఓ నాలుగిండ్లు బోళ్ళు తోముడు,బట్టలుతుకుడు  పని గూడ చేసుగుంటిని కదా, అవన్నీ అటకెక్కినట్టే కదా!

అయితేందే? ఇల్లు ఎట్ల గడువాల్నన? రాజు లేకుంటే రాజ్జరికం పడిపోతాదే? నేను జేస్కచ్చిన యె సవరిచ్చుకుందం. నేను చేసేది దుకాన్ల గుమాస్తాగిరి కాబట్టి టైం మీద దుకాణాలు నడుపుకొమ్మన్నరు కనుక డోకా లేదు.

ఈ నష్టానికి ఆదుకోనికే గదా బియ్యం, పప్పులు, వంటి సరుకులు రేషన్ ల ఇత్తాంది గదనే. జాగున్నంత వరకే కాళ్ళు జాపుకోవాల్నని మంచి కాలమచ్చె వరకు  ఓ బుక్క తక్వ తిని ఎట్లనో నడుపు కుందం గని రంది పెట్టుకుంటే మనాదికి మందు లేదన్నట్టు పానం కరాబవుడే తప్ప ఏముంటది చెప్పు? అన్నాడు ఓదార్పుగా.

తిండికి, బట్టకు కాదయ్య రంది. ఈ మాఘ మాసంల బిడ్డ పెళ్ళి అనుకుంటిమి గదా..! ఆ కార్యం ఎట్ల వొడ్డెక్కుతదాని, ఇన్నేండ్లు కళ్ళళ్ళ వత్తులేసుకొని సూడంగ సూడంగ కాళ్ళరిగేటట్టు తిరుగంగా తిరుగంగ సంబంధం కుదిరి మంచి ముహూర్తం వచ్చె. నేను పని చేసే ఇండ్లోల్లు గూడ అంతో యింతో ఆసరయితం అనిరి. ఇంతల్నే పిడుగు వడ్డట్టు ఈ  పురుగు దేశం మీద పడే అని కూతురు పెండ్లి గురించి బాధ  పడుతూ కళ్ళలో నీళ్ళు తీసుకున్నది గంగమ్మ.

వీళ్ళ మాటలు మంచంల పండుకొని విన్న తల్లి నెమ్మదిగా లేచి మంచంలోనే కూర్చొని

ఇంటివి గదరా! మల్లేశం ఇదీ దాని సొద. పొద్దటీలి నాలుగిండ్ల పనికి  పోయ్యచ్చిన దగ్గరినుంచి వాళ్ళు రేపటి సంది రావద్దన్నారని లోపలలోపల కుములుతాంది అన్నది.

అత్తా! నా మాట కాదుగాని నీకు మాత్రం లోపల మనుమరాలు పెండ్లెట్లాని లేదా? అన్నది దగ్గరికొచ్చి.

లేకేం బిడ్డ! ఒక్కగానొక్క మనుమరాలు. పుట్టుకతోనే మూగదాయే చెవిటిదాయే. అట్లయిన సుత బట్టలు కుట్టుడు, బీడీలు జేసుడు, ఇంత చదువు తెలివి తేటలు ఇచ్చి భగవంతుడు ఆదుకున్నడని సంబుర పడ్తి. నాకండ్ల ముంగట్నే దాని పెండ్లి అయితదని ఆశపడితి. మనమొటనుకుంటే దేవుడోటి చేసె. దానికి పెండ్లే కాదనుకొని ఆశలు వదులుకుంటాంటే  సంబంధం ఖాయం చేయించె. నారు పోసినోడే నీరు పొయ్యడా అన్నట్టు ఇన్ని చేసినోడు ఈంత కార్యం గట్టెక్కించక   పోతాడ అని చూత్తాన. అని చేతులు తల పై పెట్టి దేవుడికి దండం పెట్టింది పెద్దమనిషి.

అట్లని గాలికి దీపం పెట్టి దేవుడా..! నువ్వే దిక్కని సుత అనలేం

కదత్త..! గందుకే ఇన్ని ప్రశ్నలు. అన్నది. వీళ్ళ ముచ్చట్లు ఏవీ పట్టించుకోకుండా మిషన్ కుట్టుకుంటున్న బిడ్డనే చూస్తూ.

నిజమే కావచ్చు గని, ఎన్నడు ధైర్నం జెడద్దు బిడ్డా! అంత మంచే జరుగుతది అన్నది పెద్ద మనిషి.

ఇంతలో మల్లేశం ఫోను మోగింది. తీసి హలో అన్నడు. అట్నుండి మల్లేశం కొడుకు పావన్ దుబాయ్ నుండి మాట్లాడుతున్నాడు.

నాయనా! నా కీడ తిప్పలైతాంది. చెయ్య పని లేదు తిన తిండి లేదు. అటు వద్దామన్న రాస్తాలన్నీ బంద్ ఆయే. ఈన్నే జీవిడుస్తనేమోనని గుగులైతాందే అన్నడు.

గవ్వెం మాటలు రా? కట్టం మనుషులకు గాకుంటే మానుకు, రాళ్ళు, రప్పలకు వస్తాదిరా ? ఈడు పోరనివి నువ్వే గట్ల బేజారైతే మా సంగతేంది?

కాదే బాపు..! తిండి కోసం కడుపు కాల్తాందని ఏడ్తలేను. నాకు గిన పురుగు తగుల్తే మిమ్మల్నేవ్వల సూడకుంటైత దిక్కు లేనోని లెక్క ఐతనని దిగులైతాన్దన్నాడు.

అప్పుడు కడపలోపలి సుఖం కాశీకి పాయిన దొరకదురా నాయనా! మన దేశం లనే సిన్నదో పెద్దదో ఏదన్నా పని చేసుకొని బతుకురా అంటే,సోపతిగాళ్ళు పోతాండ్రు నేను సుత పోత అని పెగ్గెలు కొట్టి పోతివి. పొలం సుత తాకట్టు వెట్టి మరీ తోల్తిమి. ఇప్పుడు ఇట్లనవడ్తివి. ఎట్లకొడుకా?అన్నడు మల్లేశం. వీరి మాటలు వింటున్న గంగమ్మ ఫోన్ తీసుకొని

కొడుకా! కొమురెల్లి ,కాలం ఎప్పుడు ఒక్క తీర్గనే ఉండదిరా, సగం చీకటి సగం వెలుతురు. వెలుగచ్చేదాన్క ఓపిక వట్టి బతికనోడే మనిషి. అని చెప్తుండగానే కొమురెల్లి అవ్వా! నాకు మీయందరిని సూడాల్ననిపిత్తాందే. అటెన్క ఎట్లయితె అట్లనిపిత్తాంది. అవ్వా! అన్నడు మళ్ళీ దుఃఖం తో. మల్ల అదే మాటంటవ్? పాణం పోవుడంటె ఆగమేనార? నీలాంటోళ్ళ కోసమే కదరా! గౌర్నమెంటు సౌలతులు జేత్తాంది. ఒగాల కర్మకాలి రోగమచ్చినా దినాం సేవలు జేసుకుంట డాట్టర్లు,నర్సులు లేరార?నువ్వు రోగం రాకముందే వత్తెట్లని భయపడుతానవ్,మరి పోలీసులు, సఫాయిలు, డాట్టర్లు, నర్స్ లు వీళ్ళంతా రోగం తోనే పోరాటం జేత్తాండ్రు కదా! ఇండ్లల్లకెల్లి బైటికి రాకుండా ఊరి పొలిమేరల్లో పోలీసులు అద్దమొలె ఎప్పటిదప్పుడు జేస్కుంట సపాయిలు, కరోనాతో దవాఖాన్ల జేరినోళ్ళకు వాళ్ళు ఊపిరి తీసుకోకుండా ఊపిరి ఓత్తాండ్రు. పొద్దుపొద్దుందాక కరెంటు పోకుండా కరెంటాఫీసోళ్ళు ఎట్ల సేవలు జేత్తాండ్రు కట్టమున్నకాడ కరువుండదంటరు. అట్నే మనోధైర్యం ముందు మాయరోగం ఎంత? టీవీల్లల్ల వార్తల్లల్ల చెప్పినట్టు కాళ్ళు చేతులు శుభ్రంగా ఒకటికి రెండుసార్లు కడుక్కుంటఉంటే ఏం కాదు. నీ కాడ ఉన్నదే వండుకొని తిను. ఫోన్లల్ల దునియా వెడ్తరు. అవన్నీ నమ్మకు. అని గంగమ్మ కొద్ది గా ధైర్యం చెప్పేసరికి పావన్ కొంచెం తెరిపికచ్చి, అవ్వా! నువ్వు జెప్పె మాటలు ఇంటాంటే నాకే సిగ్గనిపిత్తాంది. సదువు సదివిన గాని నీయంత బతుకు తెలివి నేర్చుకోకపోతిని. గీమాత్రం ఇంగితం లేకుండా మాట్లాడిన్నని నాకే నామోషి అనిపిత్తాంది. ఇగెప్పుడు ఇట్లనుకోనే. ఇంకో ముచ్చట చెప్పున్న. పొద్దటీలి మనూరి రవీందర్ గాడు రమేశ్ గాడు పాల వ్యానేదో వత్తాంటే దానెనుక మల్లవడి వచ్చిండ్రు గాని, నాకు ధైర్యం సాల్లే.

వద్దు కొడుకా! గసోంటి పిచ్చి పనులు జెయ్యకు, నేన్జెప్పినట్టు ఇను. అన్నది గంగమ్మ.

సరేలే అవ్వా! ఇగ నేనేమాలోచించగని, చెల్లె, బాపమ్మ బాగున్నారానే? అన్నడు.

నిమ్మలమే బిడ్డ! నీగురించే పానం తొక్కులాడ్తాంది. గాని నువ్వు సోచాయించకు. ఇగుండుమని ఫోను పెట్టేసింది.

గంగూ! శకునం చెప్పే బల్లి కుడిదిలవడ్డట్టు కొడుక్కుఇంత ధైర్నం చెప్పిందానివి నువ్వెందుకు ధైర్నం జెడ్తానవే? అన్నడు మల్లేశం.

ఒంటి పక్షోలే ఒక్కడున్నాడాడ, వానికి నేను నా కట్టం చెప్పుకుంటే వాడు ఇంకింత నారాజైతడు. అందుకే మేడిపండు వోల్నే చెప్పాలే అని అన్నది.

నిజమేనే! గంగమ్మా! ఆపత్కాలంలో ఆయువుపట్టు మాట బలమేనే. వానికి ఆతీర్గ చెప్పి మంచి పన్జేసినవే! ఇగ నువ్వు సుత నిమ్మలంగుండు. అని మంచం లో పడుకుంది. పెద్దమనిషి.

అవునయ పోయినపని ఏమైంది? మీ సేటు ఏమైనా ఇత్తనన్నడా? పైసలు? తమ్మునికి?

ఇయ్యాల సేటు కల్వలేదే. ఆయన వాళ్ళ నాయన డయాలసిస్ చెయ్యాలె గదా! దవాఖానాలు బందుండె. ఎట్లాని పరేషాన్ల ఉన్నడు. ఇగ ఆయనే ఆపతిల ఉంటే మన ముచ్చట ఏడ జెప్పిన, సూద్దాంతీ రేపుగిన అన్నడు.

ఇంతలో ఫోను మోగడంతో ఎత్తి హలో! అన్నడు మల్లేశం. అవతలి నుండి గంగమ్మనే అడగడం తో

గంగూ! నీకేనే అని ఫోను ఆమెకు ఇచ్చాడు.

హలో అని, అవతలి వారు చెప్పింది విని సంతోషం గా ఫోన్ పెట్టేసింది.

ఏమిటి? ఎవలు? అడిగిండు. మల్లేశం.

ఎవలంటే నేను పని జేసే డాట్టరమ్మ. ఇంటికాన్నుండి. నువ్వు పని కి ఎప్పటోల్గనే వచ్చి పో! అంటాంది.

నువ్వెట్ల వోతవే? అసలే ఆమె కరోనా వచ్చినోళ్ళను సూడవట్టె. ఆమె ఇంట్లో జేత్తే నీకేమన్న అంటుకుంటే, మేమంతా ఆగం కామా? వద్దు వద్దు అన్నడు మొండిగా.

గట్లంటె ఎట్లయ్య? పాపం ఆమె కు తల్లి, అత్తమామ, ఇద్దరు పెద్దమనుషులే. వాళ్ళను, సంటిపిల్లల్లను సూసుకోను తిప్పలైతానట్టున్నది. ఆ బాబేమో! పోలీసేనాయె ఇద్దరికి ఇల్లు సవరిచ్చుకునుడెట్లైతది? వాళ్ళు కూడా మనలెక్కనే సోచాయించితే కరోనా కు ఇంకెంతమంది బలైతరో అనిపిత్తాంది. ఈ ఆపత్కాలంలో ఒకరికొకరం పెద్దమనసు చేస్కొని సాయం జేస్కుంటనే గదా! దేవుడు మనకు సాయం జేసేది. నేను పొయ్యత్తమరి,అని మారు మాట ఇనకుండా వెళ్ళిపోయింది గంగమ్మ.

★★★★

రోజులు గడుస్తున్నాయి. కరోనాకేసులు రోజు రోజు కు పెరుగుతున్న వార్తలే కాని తగ్గుముఖం పడుతున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. వినిపించడం లేదు. గంగమ్మ పని చేస్తున్న డాక్టరు కు కూడా కరోనా సోకిందన్న వార్త గంగమ్మ కుటుంబం ను నిలువెల్లా వణికించింది. కానీ గంగమ్మ ఇదేమీ లెక్కచేయకుండా డాక్టరమ్మ హోం క్వారెంటైన్ లోకి వెళ్ళిపోగా ఆ ఇంటి ని కంటికి రెప్పలా తన సేవలతో కాపాడసాగింది.

మల్లేశం పని చేసే సేటు తండ్రికి డయాలసిస్ చేయడం కుదరక పెద్దమనిషి చనిపోవడం విషాదాన్నే మిగిల్చింది. అన్నిటికంటే ఎంతో మంచి పేరు సంపాదించుకున్న ఆయనను కడసారి చూపు చూడలేక పోయామని ఎంతో మంది తల్లడిల్లారు. సహాయానికి కూడా ఎవరూ రాకపోయేసరికి మల్లేశమే దగ్గరుండి కుడిభుజమై కార్యక్రమాలన్నీ జరపించాడు.

ఆ సేటు కూడా తండ్రి మూడవ రోజు, ఐదవ రోజు, ఇలా పన్నెండు రోజుల కార్యక్రమాలు శాస్త్రప్రకారం జరిపిస్తూ ప్రభుత్వ అనుమతి తో వలస కూలీలకు, దినసరి కూలీలకు, అనాథశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు ఇట్లా అన్నదాన కార్యక్రమాల ను ఏర్పాటు చేసి తృప్తి చెందాడు. కారుచీకటి లో చిన్న కాంతిపుంజం లా అంతటి విషాదం లోను తండ్రి ఆత్మ కు శాంతి కలిగేలా సేటు జరిపించిన దానాన్ని అందరూ వేనోళ్ళ హర్షించారు.

మల్లేశం తమ్ముడు మళ్ళీ ఫోను చేశాడు.

అన్నా! చిన్నోనికి కాలేజీ ఫీజు కట్టమంటాండ్లే, ఎట్లనన్న సదురుమని అడిగిండు. అవి కడితేనే వానికి ఆన్ లైను క్లాసు లత్తయట. లేకుంటే లేదట. ఇంకా టచ్ సెల్ కొనాల్నట. ఏంజెయ్యాల్నో తోస్తలేదన్నడు.

మల్లేశం ఓదార్పు గా ధైర్యం చెప్పాడు,కానీ తమ్మున్ని ఎలా ఆదుకోవాలనో అర్థం కాలేదు. తా దూర సందు లేదు మెడ కో డోలన్నట్టు తన బిడ్డ లగ్గం ఎట్లా జేసుడనుకుంటాంటే వీడు కూడా తననే చూడమనవట్టే అని, పిల్లి వట్టిన కోడోలెనే అయిండు.

గంగమ్మ విషయం అర్థం చేసుకుని బాగై ఇంలలోలోటికి వచ్చిన డాక్టరమ్మను అడిగింది. డాక్టరమ్మ నీ బిడ్డ పెళ్ళికి ఇద్దామనుకుంటిని. మరిఇప్పుడు నేనిచ్చే పైసలు నువ్వు మీ మరిదికి ఇచ్చుకుంటే నీ బిడ్డ పెళ్ళి ఎట్లా? అని అడిగింది.

నా బిడ్డ పెండ్లి ఈ ఏడు గాకుంటే ఇంకో ఏడు, ఈయన గాకుంటే ఇంకొగరు దొరుకుతరు గని, పిలగాని సదువు ఆగిపోవద్దమ్మా! అన్నది.

నీలాగ ఎంత మంది ఆలోచిస్తరు. నీ మంచి మనసే నీకు శ్రీరామ రక్ష అయితదని అడిగిన డబ్బులు, తన దగ్గర వాడకుండా ఉన్న లాప్టాప్ ఇచ్చింది, తన కుటుంబం ను తాను లేనప్పుడు బాధ్యత గా చూసినందుకు కృతజ్ఞతగా కూడా ఆదుకున్నది.

మల్లేశం కర్ఫ్యూ సడలింపు సమయంలో  తమ్ముని కి డబ్బులు, లాప్టాప్ చేరవేశాడు. పెద్దబాపు కు పరి పరి విధాలుగా థాంక్స్ చెప్పుకున్నడు. తమ్ముని కొడుకు. ఇంటి అవసరాలకు ఆసరవుతున్నామని దేశంలో  తమలాంటి వాళ్ళు ఎందరున్నారో గదాని అనుకోవట్టిండ్రు గంగమ్మ కుటుంబం.

అందరి మేలు కోరుతూ కరోనా నుండి ప్రపంచ మంత బాగుండాలని ఉడుతా భక్తి తో ఉడుత సాయం గా జ్యోతులు వెలిగిస్తూ ప్రార్థన లు చేస్తూ కరోనా పై పోరాడుతున్న డాక్టర్లకు, సఫాయిలకు, పోలీసులకు, విద్యుత్ ఉద్యోగులకు ఆత్మస్థైర్యాన్ని,ఆరోగ్యాన్ని ఇవ్వమని వేడుకుంటున్నారు. ఇలా ఉండగా పెండ్లి ని గురించి వియ్యాలవారు మల్లేశం కు ఫోను చేయగా ఆ సమయంలో దుకాణంలోనే ఉండటం తో సేటు ముచ్చటంతా విని, యాభైమంది కంటే ఎక్కువ అనుమతి లేనందున ఈ సమయంలో నే శుభకార్యం గట్టెక్కించుకోవాలని సలహా ఇచ్చాడు. కానీ మల్లేశం పరిస్థితి అర్థం చేసుకున్న సేటు నా తరుపున పెండ్లి భోజనాలకు అయ్యే ఖర్చులు ఇస్తాననడంతో కుదుటపడ్డాడు. అలాగే పెద్దమనసు చేసుకుని తనకు తెలిసిన బట్టలదుకాణం సేటు కు చెప్పి కావలసిన పెండ్లి బట్టలు కూడా ఇప్పించాడు. కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లయిందని వియ్యాలవారు కూడా మీకు ఉన్నంతలనే  చెయ్యుమని అనడం తో వెయ్యేనుగుల బలం వచ్చినట్లయింది. ఇక మిగిలింది మంగళ సూత్రం, మట్టెలు. ఇప్పుడున్న పరిస్థితులలో అవి కూడా గగనసుమములే అని తోచింది.

ఈ ఒక్కటీ ఎవరైనా ఇస్తే బాగుండని ఈ కష్టం పోయిన తర్వాత వారి బాకీ తీర్చెయ్యాలనుకున్నాడు. కొడుకు ఫోను చేసినప్పుడు అదే విషయం చెప్పిండు. బాపూ! నువ్వేం తండ్లాడకు. నేను ఇక్కడ జేసే సేటు దగ్గర మాట్లాడి ఎప్పుడో దుబాయ్ బంగారం మంచి గుంటదని నా చెల్లెలు కు నా కష్టం తోటి చేయించాలనే ఎప్పుడో చేయించిన. సమయం వచ్చే దాకా చెప్పద్దని ఆగిన అన్న కొడుకు మాటలకు భార్యాభర్తలిద్దరికీ చెవుల అమృతం పోసినట్లయి కొడుకు ప్రయోజకుడైండని మురిసిపోయారు.

అన్నీ అనుకూలించడం తో పెళ్ళి ఏర్పాట్లు మొదలు పెట్టారు. కావ్య మాత్రం ఎలాగైనా సరే అన్నయ్య రావాల్సిందేనని పట్టుపట్టింది. అంతేగాకుండా తన అన్నయ్య లాంటి వలస కూలీలను స్వదేశానికి రప్పించడానికి  ఎవరో ఒక మహానుభావుడు సాయం చేస్తున్నాడని తెలిసి తానుకూడా సహాయం ను అర్థిస్తూ డాక్టరమ్మ భర్త పోలీసు సారు తో ట్విట్టర్ లో ట్వీట్ చేయించింది.

ఆమె శ్రమ ఫలించి ఆ మహానుభావుడు త్వరలో నే పావన్ ను ఇంకొంత మందిని రప్పించాడు. ప్రతిఫలంగా కృతజ్ఞతా పూర్వకం గా తాను స్వయంగా కుట్టిన మాస్కు లను తన లాంటి పేద వారికి మీ చేతుల మీదుగా పంచుమని పంపించింది. అందరి ప్రశంసలు అందుకున్నది.

ఇలా మనిషి కి మనిషి కి మధ్య సహకారం వెల్లవిరిసి నప్పుడు ఎటువంటి గత్తరలైనా తలవంచవలసిందే నని చాటుతుండగా ఆపన్నహస్తాలు అందించిన ఆశీస్సులతో కావ్య పెళ్ళి వైభవంగా జరిగినది.

పరుల మేలు కోరుకోవటం లోనే తమ సుఖము దాగుందని అందరూ తెలుసుకుంటుండగా కరోనా తాను వచ్చిన పని పూర్తయినట్టుగా తోక ముడవడం మొదలు పెట్టింది.

★★★★★★★★

తెలుగు కళా సమితి

**Telugu Fine Arts Society**

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

# FREE COVID VACCINATION DRIVE




**Date:** Sunday, December 19th 2021 **Time:** 12 PM to 3 PM

**Place:** 1553 NJ-27, Somerset, NJ 08873
Suite#1600 Lower level (LL)

**Kids age limit:** (5 to 11 years) (1st & 2nd) Pfizer
Parent must provide valid ID accompanying kids
**Adults Regular Booster:** Pfizer and Moderna

NO out of pocket expenses

*Please bring your Pharmacy Insurance card along with a valid ID*

*Walkins are welcome but registration is preferred.*

**Peckman's Pharmacy**

**Register at www.tfasnj.org**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Jyothi Gandi | 732-208-9599 |
| | | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| | | Srinivas Cheruvu | 732-447-6686 | Ravi Annadanam | 917-355-5503 |

# COVID VACCINATION DRIVE



# సామూహిక మారణకాండ!

జడా సుబ్బా రావు

ముక్కు ఎగబీల్చినప్పుడల్లా
ముచ్చెమటలు పోస్తున్నాయి
ఎర్రబారుతున్న కళ్లను చూస్తుంటే
గుండె నిలువుగా దహించుకుపోతోంది
దగ్గు... తెరలు తెరలుగా దేహాన్ని కుదిపేస్తుంటే
పై ప్రాణాలు పైనే పోతున్నట్లున్నాయి

తుమ్ము... గుమ్మం దాటుతుందంటే
మృత్యువేదో ముందుకు తోస్తున్నట్లుగా ఉంది!
భయమో బాధ్యతారాహిత్యమో
వర్తమాన భారతాన్ని చూస్తున్న దేహాలకు
భవిష్యత్తుపై భరోసా కరువైంది!
కుప్పలుతెప్పలుగా శవాలు

కడచూపుకు నోచుకోలేని దహనాలు
పచ్చని చెట్లను నరికి నిర్మించుకున్న
పారిశ్రామిక సమాధుల నిండా
ఆక్సిజన్ పీల్చడానికి ఆయాసపడుతున్న జనాలు!

అయినవారిని పలకరించలేక
ఆత్మీయుల్ని కలుసుకోలేక

గొళ్ళేలు బిగించిన గదుల్లోపల
నడిచే శవాల్లా తిరుగుతున్న ప్రాణాలు!

ఇప్పుడు ప్రపంచానికి మళ్ళీ జ్వరమొచ్చింది...
ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతోంది
ఉండుండీ ఉలిక్కిపడుతోంది!
మరణశయ్యపై పడుకుని మొరపెడుతోంది
పాలకులారా!
స్థలాలు చాలని శవాల దిబ్బలు దున్ని
మరో కాంక్రీటు కీకారణ్యాన్ని నిర్మించకండి
కొడిగడుతున్న గుండెల్లో ప్రాణవాయువులూది
సామూహిక మారణకాండకు స్వస్తి పలకండి!

SONA®
JEWELERS

AITA

# పుణ్యపురుషుడు

**జొన్నలగడ్డ రామలక్ష్మి**

'పురుషులందు పుణ్యపురుషులు వేరు' అన్నాడు వేమన. అనడానికి కొన్నేళ్లముందు తనూ పుణ్యపురుషుడు కాదుట. ఐనా ఆయనకి యోగి అన్న గౌరవప్రదమైన బిరుదు దక్కింది.

పరమదుష్టుడైనా సరే, మార్పొస్తే చాలు. పతనమైనా సరే, పశ్చాత్తాపపడితే చాలు. గౌరవించడానికి సమాజం ఎదురుచూస్తుంటుందనడానికి ఉదాహరణలు వాల్మీకితోనే మొదలయ్యాయి. అదీ పురుషుడి అదృష్టం!

స్త్రీకి అలాంటి అవకాశం లేదు. పతనమవడంలో తన తప్పు లేకపోయినా కూడా, ఆమె ఎన్నటికీ పుణ్యస్త్రీ కాలేదు.

ఈ వివక్షకు స్త్రీలు అలవాటు పడిపోయారు. ఎంతలా అంటే– ఈ వివక్షను సమర్థించడంలో ప్రధానపాత్రను తామే పోషించడానికి పోటీ పడతారు.

కంప్యూటర్సులో పీజీ చేసిన నేను, ఈ వివక్షను చిన్నప్పుడే గుర్తించాను. ఎదురు తిరగాలని చదువుకునే రోజుల్లోనే గట్టిగా అనుకున్నాను. హైస్కూల్లో, కాలేజిలో చాలామంది అబ్బాయిల్ని అందీఅందక ఊరించేదాన్ని. కానీ వాళ్లు మరీ దగ్గరగా వస్తే, ఎలాగో తప్పించుకునేదాన్ని. శీలం పోతుందని కాదు. శీలమనేది ఉంటే, అది ముందు అబ్బాయికీ, ఆతర్వాతే అమ్మాయికీ పోతుందని నమ్మాను. ఐనా ఎందుకో శీలాన్ని కాపాడుకోవడం నా ధర్మం అన్న భావంనుంచి బయటపడలేకపోతున్నాను.

నా సందిగ్ధాన్ని, 'మిడిల్ క్లాస్ వాల్యూస్' అని నిరసిస్తాడు నా భర్త విక్రం. ఐతే ఆ వాల్యూస్ కోసమే ఏరికోరి నన్ను పెళ్లి చేసుకున్నాడని తెలుసు. కానీ తనొప్పుకోడు. 'హైసొసైటీ హిపోక్రసీ' అని నేనంటే ముచ్చటగా నవ్వేస్తాడు.

మా పెళ్లయి రెండేళ్లయింది. విక్రం చామనచాయలో తెలుపుకి తక్కువ, నలుపుకి ఎక్కువ. డబ్బులోనూ నలుపుకి ఎక్కువ, తెలుపుకి తక్కువ. సమాజంలో అతడికున్న విలువకి నల్లడబ్బే కారణం. మా పెళ్లయిన ఆర్నెల్లకే విక్రం నాకోసం ఓ డబుల్ బెడ్రూం ఫ్లాట్ కొన్నప్పుడు నల్లడబ్బుని నేను నిరసించలేదు.

అతడు బిజినెస్ టూర్లో ఉన్నప్పుడు నేను నా ఫ్లాట్ కొచ్చి ఉంటాను. ఈరోజూ అలాగే నా ఫ్లాట్ లోనే– హాల్లో సోఫాలో కూర్చుని, టీపాయ్ మీదున్న మోనిటర్ చూస్తున్నాను.

వంటింట్లో పనిమనిషి సీత గిన్నెలు తోముతోంది. నేను గమనిస్తానని తెలుసేమో శ్రద్ధగానే పనిచేస్తోంది. కానీ నా ఆలోచనలు పుణ్యపురుషుడు వరుణ్ చుట్టూ తిరుగుతున్నాయి. అతడు ఇంకో అరగంటలో ఇక్కడికి రావాలి. అప్పటికి సీత బెడ్రూంలో ఇల్లోత్తుతూ ఉండాలి. ఆ దృశ్యం మోనిటర్లోంచీ వరుణ్ చూడాలి. సీత వెళ్లిపోయేక ఇంట్లో నేనూ, వరుణ్ ఇద్దరమే ఉంటాం. తర్వాత---

వేట మొదలౌతుంది. మామూలు వేట కాదది. పులులూ, సింహాలకంటే క్రూరమైన మగాణ్ణి పట్టే వేట అది. నాకిష్టమై ఆ వేటకు దిగలేదు. అంతా విక్రం లీల!

పెళ్లైన కొత్తలో ఓ నెల్లాళ్లు ఇండియాలోనూ, రెణ్ణెల్లు ఫారిన్ లొకేషన్లలోనూ– మా హనీమూన్. అప్పుడు జీవితం ఓ రంగులకల అనిపించింది. కానీ ఆ తర్వాత మా విహారాలు ఆగిపోయి, నాది జనానా జమానా అయింది. ఆ తర్వాత– విక్రం మనసు కూడా, అతడి డబ్బులాగే తెలుపుకి తక్కువ, నలుపుకి ఎక్కువ అని తెలిసింది.

ఓసారి విక్రం ఒక్కడూ స్విట్జర్లాండ్ వెళ్లి రెండు వారాలున్నాడు. ఆ సమయంలో అతడి కజిన్ జైరాజ్ ఓరోజున ఏకాంతంలో ఉన్న నా దగ్గరకొచ్చి చొరవ చేశాడు. చెంప ఛెళ్లుమనిపించాను. జైరాజ్ తడబడలేదు, "వయసులో ఉన్నావ్. పది రోజుల్నించి మగతోడు లేదు. స్విట్జర్లాండులో ఉన్న విక్రంకి న్యూ రిక్రూట్ పాయల్ తోడుంది. నువ్వు మనిషివి కాదా, ఉప్పు కారం తినడం లేదా? లెటజ్ ఎంజాయ్, నో ఇన్హిబిషన్స్" అన్నాడు చెంప తడుముకుంటూనే.

హైసొసైటీకి ఇది మామూలేనని విన్నాను. ఐనా జైరాజ్ మాటల్ని పూర్తిగా నమ్మలేక, స్విట్జర్లాండులో ఫేస్‌బుక్ ఫ్రెండ్ లేఖనికి విక్రం వివరాలు చెప్పాను. తను వాళ్లని కలుసుకుని, వాళ్లతో సెల్ఫీ కూడా తీసుకుని నాకు పంపింది. 'ఎనీ డౌట్స్' అంటోంది ఆ ఫొటో.

తిరిగొచ్చేక జరిగింది చెప్పి విక్రంని నిలదీస్తే– విక్రంకి జైరాజ్ మీద కోపం రాలేదు. 'చెంప ఛెళ్లుమనిపించావుగా, మరి నీ జోలికి రాడులే' అన్నాడు. లేఖని గురించి మాత్రం, "అనవసరంగా ఆ అమ్మాయిని శ్రమ పెట్టావ్! నన్నడిగితే నేనే చెప్పేవాణ్ణిగా" అన్నాడు.

"నీకు తప్పనిపించడం లేదా?" అంటే– "ఫర్గెట్ ది మిడిల్ క్లాస్ వాల్యూస్ డార్లింగ్! ఆడదానికి కావాల్సింది సెక్యూరిటీ. అది నీకిచ్చాను. బీ హ్యాపీ. మగాడికి కావాల్సింది వెరైటీ. లెట్ మీ బీ హ్యాపీ" అని తేలిగ్గా నవ్వేశాడు.

"మగాడు వెరైటీ కోరడాన్ని సమర్థించేవేనా, హైసొసైటీ వాల్యూసంటే?" అన్నాను కోపంగా.

"కమాన్ డార్లింగ్! మగాడి వాల్యూస్ కి మిడిలూ, హై క్లాసులుండవు. నువ్వు కనుక వాల్యూస్ కోసం ఓ మిడిల్ క్లాస్ వాణ్ణి చేసుకున్నావనుకో. వాడు నేనిచ్చే సెక్యూరిటీ ఇవ్వలేడు. కానీ వాడూ వెరైటీ కోరతాడన్నది గ్యారంటీ"

నాకు నచ్చకపోయినా అతడి మాటలో నిజముంది. సమాజ నియమాల్ని పాటించకపోతే, ఆడది అపరాధభావంతో తలొంచుకుంటుంది. పురుషుణ్ణన్న అహంతో, మగాడు రొమ్ము విరుచుకుని తిరుగుతాడు.

నాకుక్రోషమొచ్చింది, "ఐతే నాదీ నీ రూటే. నాకొద్దీ సెక్యూరిటీ.

నాకూ కావాలి వెరైటీ" అన్నాను.

చెంప ఛెళ్లుమనిపిస్తాడనుకున్నాను. కానీ మళ్లీ తేలికగా నవ్వేశాడు విక్రం.

"దట్స్ గుడ్. నువ్విలా చేస్తే నాకూ గిల్టీ ఫీలింగుండదు. నా సరదాలకి నువ్వడ్డు రాకు. నీ సరదాలకి నేనడ్డు రాను. ఎటొచ్చీ చిన్న జాగ్రత్త! ఏంచేసినా గుట్టు పాటించాలి. మన మధ్య గొడవలొచ్చినా రచ్చకెక్కకూడదు. మనకి పుట్టే బిడ్డ డీఎన్యే టెస్టుకి నిలబడాలి. మనం మామూలోళ్లం కాదు. మీడియా దృష్టంతా మనమీదే ఉంటుందని మర్చిపోకు" అన్నాడు. విక్రం

తెల్లబోయాను. అతడిది విశాలహృదయమనాలో, బలహీనతని జయించలేని అసహాయత అనాలో, విలువల్ని కాదనలేని నా మధ్యతరగతి మనస్తత్వంపై నమ్మకమో అర్థం కాలేదు. "అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకున్న దంపతులం మనం. నీకీ ఏర్పాటు బాగుందా?" అన్నాను అసంతృప్తిగా.

"ఏం చేసేది? నాకునేనుగా అమ్మాయిల వెంటబడ్డంలేదు. నా డబ్బు, హోదా చూసి వాళ్లే తమ అందాన్ని ఎర వేస్తున్నారు. పడిపోవడం బలహీనతే కానీ, మగాడిగా నాకది సహజం" అన్నాడు విక్రం.

"అందరు మగాళ్లూ అలా ఉండరు. పురుషులందు పుణ్యపురుషులూ ఉంటారు" అన్నాను.

"ఐతే అలాంటి పుణ్యపురుషుడు ఒకే ఒక్కణ్ణి చూపించు. నన్ను నేను మార్చుకుంటాను" అన్నాడు విక్రం. అదో సవాలులాగా ఉంది, బాధ్యతను నామీదకు నెట్టేస్తున్నట్లూ ఉంది. నేను మాత్రం, 'దొరికావులే' అనుకుని, "ఈరోజునించే నేనా ప్రయత్నం మీదుంటాను. సరేనా?" అన్నాను. విక్రం కూడా ఆ విషయంలో తనూ సీరియస్సే అన్నట్లు, వెంటనే నాకోసం ఈ అపార్టుమెంటు కొన్నాడు.

అప్పట్నించీ వేటకోసం- పార్టీల్లో, థియేటర్లల్లో, పార్కుల్లో- తిరుగుతున్నాను. అన్యోన్యదంపతుల్ని గమనించి వాళ్ల వివరాలు సేకరించి, నాకు అనువనిపించిన మగాణ్ణి ఎంచుకోవడం ఆ వేటలో మొదటి భాగం. తర్వాత ఆ మగాడు ఒంటరిగా ఎప్పుడు దొరుకుతాడా అని- జింకకోసం మాటేసిన పులిలా కాచుకునేదాన్ని. పరిచయం చేసుకుని నా ఇష్టాన్ని సూచించి, నా ఫ్లాటుకి రప్పించేదాన్ని. అక్కడ వాళ్లని రెచ్చగొట్టడానికీ, వాళ్లు రెచ్చిపోతే అమాయకత్వం నటించడానికీ, నేను వారిస్తే ఆవేశంలో దౌర్జన్యానికి పాల్పడినవాళ్లని అదుపు చేసి బెదిరించడానికీ పథకాన్ని రూపొందించాను.

వయసు, సొగసు, అందం, ఆకర్షణ- ఆపైన డబ్బు ఉన్న ఆడదాన్ని. నేను తల్చుకుంటే ప్రియులకు కొదవా?

అలా ఇప్పటికి నలుగురొచ్చారు నా ఫ్లాటుకి. ఒక్కడూ పుణ్యపురుషుడు కాదు. ఐదోవాడు సారథి పుణ్యపురుషుడు కాదు కానీ, నా అదృష్టమో, దురదృష్టమో- అతడు సైకియాట్రిస్టు.

పార్కులో ఒంటరిగా కలిసినప్పుడు, నేనతణ్ణి నా చూపులతో హిప్నొటైజ్ చేస్తున్నానని అనుకున్నాను కానీ, అతడే నన్ను హిప్నొటైజ్ చేసి, నా పథకం తెలుసుకున్నాడు. నేనతణ్ణి నా ఫ్లాటుకి ఆహ్వానించినప్పుడు, "నువ్వు చాలా డేంజరస్ గేం ఆడుతున్నావ్. తొందరగా ఆపెయ్యకపోతే, నీ జీవితమే నాశనమౌతుంది" అన్నాడు. ముందు బుకాయించాలనుకున్నాను. కానీ, అతడు నా పథకాన్ని నాకంటే బాగా వివరించేక, ఇక దాచేదేముందిలే అనుకుని- కాసేపటికి నా కథ చెప్పాను. సారథి నిట్టూర్చి, "నీ స్పందనలో న్యాయముంది కానీ, ఇది పురుషప్రపంచం. ఇక్కడ పురుషుడిదెప్పుడూ విన్-విన్ సిట్యుయేషన్. ఇప్పుడు నువ్వూ నేనూ దగ్గరైతే- నీది పతనం, నాది అనుభవం. నువ్వనుకునే వేట కూడా పురుషులకి ఆనందాన్నే ఇస్తూ, నిన్ను అసంతృప్తికి గురి చేస్తుంది" అన్నాడు.

అప్పుడు నా బుర్రలో ఏదో వెలిగింది, "ఇవన్నీ నాకూ తెలుసు. జీవితం నాశనమైనా సరే, వేట ఆపరాదను కున్నాను. కానీ ఇక వేట ఆపేయొచ్చు. ఎందుకంటే, నేను వెదుకుతున్న పుణ్యపురుషుడివి నువ్వే! అందుకు నిదర్శనం, నువ్వు నా ఫ్లాటుకి రాననడమే!" అన్నాను.

"నీ మనసు చదివి నీ అసలు ఆలోచనలు పసికట్టాను కాబట్టి, రానన్నాను. వచ్చానో, నిన్ను కాదనగల నిగ్రహం నాకు లేదని నిజాయితీగా ఒప్పుకుంటున్నాను!" అన్నాడు సారథి.

మనసులో కించిత్ గర్వం. అంతలోనే రవంత సిగ్గు. ఆ వెంటనే వాస్తవ స్ఫురణ. "నువ్వు సైకియాట్రిస్టువి. నువ్వే ఆ పుణ్యపురుషుడివని విక్రంని నమ్మించడం నీకు కష్టం కాదు" అన్నాను బ్రతిమాలుతున్నట్లు.

సారథి కాసేపు ఆలోచనలో పడ్డాడు. తర్వాత నెమ్మదిగా, "వేట ఆపాలని మనస్ఫూర్తిగా అనుకుంటున్నావని నమ్మకం కుదిరింది కాబట్టి నీకు- అసలు సిసలు పుణ్యపురుషుడు వరుణ్‌ని పరిచయం చేస్తాను" అన్నాడు.

వరుణ్ అతడి మిత్రుడు. నీతికీ, నిజాయితీకీ, నిబద్ధతకీ, విలువలకీ తన తర్వాతే ఎవరైనా! పెళ్లయిన మరుక్షణం నుంచే భార్య అతడికి నిజంగా అర్థాంగి ఐపోయింది. మనసుకి నచ్చిన ఆదర్శాల్ని నియమంలా పాటిస్తాడు. ఇక పరోపకారం విషయానికొస్తే- అందుకు ఏమైనా చేస్తాడు, ఎంత రిస్కయినా తీసుకుంటాడు.

"అతణ్ణి నేను కలవడమెలా?" అన్నాను.

"నీకతడు ఒంటరిగా దొరకడు. కాబట్టి నేనే అతణ్ణి నీవద్దకు పంపుతాను" అన్నాడు సారథి.

"నువ్వు పంపితే వస్తాడా?"

"వస్తాడు? నేనతడికి నువ్వు నా పేషెంటువని చెబుతాను. డిప్రెషన్లో ఉన్నావనీ, కాంప్లెక్సుతో బాధపడుతున్నావనీ, ఆ కారణంగా నీ ప్రవర్తన విపరీతంగానూ, అపార్థాలకు దారి తీసేదిగానూ ఉంటుందనీ నమ్మబలుకుతాను. నీతో ఏకాంతంలో హుందాగా ప్రవర్తించడమే, తగిన చికిత్స అని నమ్మిస్తాను. తప్పక వస్తాడు"

అన్నాడు సారథి.

అర్థమైంది. వరుణ్ నాకు ఉపకారం చేస్తున్నాననుకుని వచ్చి, నా ఉచ్చులో పడతాడు. తర్వాత నా ఆకర్షణకి తట్టుకోగలడా? సారథి దృష్టిలో ఇంకా పుణ్యపురుషుడిగానే కొనసాగగలడా?

అసలు సారథి వరుణ్ గురించి నిజమే చెబుతున్నాడా? నా ఉచ్చునుంచి తప్పించుకుందుకు వరుణ్‌ని ఎరగా చూపిస్తున్నాడా? వరుణ్ అతడికి మిత్రుడా, శత్రువా?

వరుణ్ రాకకి సారథి ఈరోజు ముహూర్తం పెట్టాడు. నేను ఇంట్లో వరుణ్ కోసం ఎదురు చూస్తున్నాను.

అంతలో కాలింగ్‌బెల్ మ్రోగింది. మోనిటర్లో చూస్తే సీత బెడ్రూంలో ఉంది. చీర ఎగగట్టి కూర్చుని నేల ఒత్తుతోంది. ఆ పని చేస్తున్నప్పుడామెకు ఇతరులు తనని గమనిస్తున్నారన్న స్పృహ ఉండదు. అదే నాక్కావలసింది కూడా!

ఒకసారి నన్ను నేను చూసుకున్నాను. నైటీలో కొంచెం సెక్సీగానే ఉన్నానని అనిపించింది. అయినా సంకోచించ కుండా వెళ్లి తలుపు తీస్తే- ఎదురుగా ఆరడుగుల అందగాడు.

అంతకుముందు ఇద్దరం ఫోన్లో విడియో చాట్ చేశాం. నేరుగా మనిషిని చూడ్డం ఇదే ప్రథమం.

నన్ను చూసి కొంచెం ఇబ్బందిపడి, లోపలికి రావడానికి తటపటాయిస్తుంటే, “నైటీలో ఉన్నాను మన్నించాలి” అని నవ్వుతూ పక్కకు తప్పుకుని లోపలికి దారి చూపించాను.

మాట్లాడకుండా లోపలికొచ్చాడు. ఇద్దరం హాల్లోకి నడిచాం. అతడు సోఫాలో కూర్చున్నాడు. నేనతడికి ఎదురుగా కూర్చున్నాను. సీత మా ఇద్దరికీ కనిపించే పొజిషన్లో ఉంది మోనిటర్.

“సీతా! గది ఒత్తడం అవ్వగానే నువ్వు వెళ్ళిపోవచ్చు. ఈ వేళ్టికి ఇంకేపనీ లేదు” అన్నాను మోనిటర్లో చూస్తూ. అతడి దృష్టిని మోనిటర్ వైపు మళ్లించడం నా పథకంలో భాగం.

అంతవరకూ నావంక చూడకుండా అటూఇటూ చూస్తున్న వరుణ్ దృష్టి మోనిటర్ మీదకు మళ్లింది. తను వచ్చింది సీత కోసమే అన్నట్లు, తదేక దీక్షతో ఆమెనే చూస్తున్నాడు.

సీత ఇల్లొత్తడం అయింది. లేచి నిలబడి నడుముకి బిగించి కట్టిన పైట చెంగు తీసి దులిపి సరిచేసుకుంది.

ఆ మాత్రానికే వరుణ్ సోఫాలో వెనక్కి వాలి కళ్లు మూసుకున్నాడు. ‘ఇతగాణ్ణి ముగ్గులోకి దించడం అంత సులభం కాదు’ అనుకుంటూ, ‘ఇది నీకు మెడిటేషన్ సమయమా?’ అన్నాను.

“మామూలుగా ఐతే కాదు. కానీ సారథి నాకప్పగించిన బాధ్యతకి ధ్యానం అవసరమే” అన్నాడతడు కళ్లు తెరవకుండానే. మరి కళ్లు తెరిస్తే, ఎదురుగా నైటీలో నేను- తెలుగు సినీప్రేక్షకుల్ని రెచ్చగొట్టే ఉత్తరాది భామల్లా!

సీత వెళ్లిపోయింది. “డ్రెస్ మార్చుకుని వస్తాను. అప్పుడు మాట్లాడుకుందాం” అని బెడ్రూంలోకి వెళ్లాను.

ముందు నైటీ తీసేశాను. అప్పుడు నా ఒంటి మీద నూలుపోగు లేదు.

అందగత్తెని. ఒంటి సంరక్షణలో పొందికగత్తెని. ప్రొఫెషనల్ మోడల్స్ కూడా అసూయపడే అంగసౌష్టవం నాది.

అబ్బురంగా నన్ను నేనే చూసుకున్నాను. నాతోపాటు మరో రెండు కళ్లు, అవీ మగ కళ్లు- నన్ను గమనిస్తాయని తెలుసు. ఎందుకంటే హాల్లో మోనిటర్ ఆఫ్ చెయ్యలేదు. దాని రిమోట్ వరుణ్‌కి ఇవ్వలేదు.

అతడు నన్ను మోనిటర్లో చూస్తున్నాడని తెలియనట్లే నటిస్తున్నాను. అతణ్ణి వీలైనంతగా రెచ్చగొట్టాలి మరి!

బీరువా దగ్గరికెళ్లి తలుపు తీశాను. ఎక్కువగా చుడీదార్లు వేసుకునే నేను, అప్పుడు మాత్రం చీర ఎంచుకున్నాను. లంగా, బ్లౌజు, బొట్టు, గొలుసు- అన్నీ చీరకు మ్యాచ్ అయ్యేవే.

తీరుబడిగా దుస్తులు ధరించాను. ధరించడంలో వెబ్ సిరీసుల్లో ఓటీటీ వాళ్లు ఉత్సాహపడే సెక్సీ పోజులిచ్చాను. తర్వాత హాల్లోకి వెడితే, అక్కడి దృశ్యం నేను ఊహించనిది.

మోనిటర్లో బెడ్రూం స్పష్టంగా కనిపిస్తోంది. వరుణ్ సోఫాలో వెనక్కు వాలి కళ్లు మూసుకుని ధ్యానంలో ఉన్నాడు. బహుశా నేను నైటీ తీయబోతున్నప్పుడే ధ్యానం మొదలెట్టేసి ఉంటాడు.

“మేనక వచ్చేసింది. చేసేది తపస్సు అయితే ఇక చాలించు” అన్నాను. అతడు కళ్లు తెరిచి నన్ను చూశాడు. ముఖంలో నేనాశించిన ఆవేశం లేదు. చిన్నగా నవ్వి, “యు ఆరే బ్యూటిఫుల్ వుమన్ అండ్ యు హావే బ్యూటిఫుల్ బాడీ. నీ డ్రెస్ సెన్సు అద్భుతం. ఓసారి మా ఇంటికొచ్చి నా భార్య హేలకి టిప్సు ఇవ్వాలి” అన్నాడు.

‘నీ భార్య ప్రస్తావన తేవడానికి ఇదా సమయం. వెరీ అన్‌రొమాంటిక్’ అనుకుంటూ, “ష్యూర్” అన్నాను. ఇద్దరం అరగంటసేపు మాట్లాడుకున్నాం. నా డిప్రెషన్ పోగొట్టాలనో ఏమో, నేనేం మాట్లాడినా అందులోంచి నాకే తెలియని భావాలు వెలికితీసి నన్ను పొగుడుతున్నాడతడు. ఆ మాటల్లో సమయస్ఫూర్తి, హాస్యచాతుర్యం, సాహితీ పరిజ్ఞానం, తెలివి ఉన్నాయి. తనకంటే ఎక్కువగా ఎదుటివారి గురించి మాట్లాడే హుందాతనముంది.

‘ఇలాంటివాడుంటే, ఏం తడితే అది కాగితంమీద బరికేసి గొప్ప కవిని అనిపించుకోవచ్చు’ అనుకున్నాను.

అతడి సమక్షం నాకు ఆహ్లాదంగా అనిపించింది. మనసు నిర్మలమైంది. అతడు సెలవు తీసుకుంటాననేదాకా, అతణ్ణి రప్పించింది వేటాడ్డానికన్న విషయమే గుర్తు లేదు. సారథి చెప్పిందాన్నిబట్టి, స్టెప్ వన్ లో నా వేట ఫెయిలవచ్చన్న అనుమానముంది. అందుకే స్టెప్ టూకి అన్నీ సిద్ధం చేసుకున్నాను.

“నీ పరిచయం నా అదృష్టం. ఈరోజు నీతో ఇలా మాట్లాడ్డం నాకో గొప్ప అనుభవం. నా మనసెంతో తేలికపడింది. నౌ ఐ హావే రిక్వెస్ట్. విల్ యు అబ్లైజ్” అన్నాను.

అతడు క్షణం కూడా తటపటాయించకుండా, “ష్యూర్” అన్నాడు.

స్టార్ హొటల్ కౌశిక్‌లో రొమాన్సిటీ అనే మినీ థియేటర్లో లఘుచిత్రాలు ప్రత్యేకంగా తీయించి వేస్తుంటారు. నిడివి అరగంట. టికెట్ వెయ్యిరూపాయలు. టూరిస్టులకని ఉద్దేశించబడినవి కాబట్టి, వాటికి ఎక్కువ పబ్లిసిటీ ఉండదు. చూసేవాళ్లు సాధారణంగా జంటలుగా వస్తారు. ఒంటరిగా వచ్చినవాళ్లు– సినిమా కాగానే జంటకోసం పరుగెడతారు. పెళ్లయిన కొత్తలో నేను, విక్రం ఓ ఫిల్మ్ చూసి– జంటగానే ఇంటికి పరుగెత్తాం.

“ఎల్లుండి రొమాన్సిటీలో సాయంత్రం నాలుగుకి ‘ఈ ప్రేమలు మాకొద్దు’ అనే షార్ట్ ఫిల్మ్ ఉంది. అది నీతో చూడాలనుంది. రెండు టికెట్లు తెప్పించి ఉంచాను. ఈ వేళ టాకింగ్ లాగే, లెటజ్ ఎంజాయ్ అనదర్ థర్టీ మినిట్ సెషన్ వాచింగ్ ఎ ఫిల్మ్. ప్లీజ్ డోంట్ సే నో’ అంటూ టికెట్లున్న కవరు అతడికి అందించాను.

వేటలో ఇది నా బ్రహ్మాస్త్రం. ఇంతవరకూ ఎవరిమీదా ప్రయోగించాల్సిన అవసరం రాలేదు. దీన్ని బ్రహ్మాస్త్రం అని ఎందుకన్నానంటే– రామాయణకాలంనుంచీ బ్రహ్మాస్త్రానికి కట్టుబడ్డం ఓ మర్యాదగా చెలామణీ ఔతోంది.

వరుణ్ వద్దనలేదు సరికదా, “ష్యూర్” అన్నాడు. ఆ తర్వాత ఆ రోజుకోసం చాలా అసహనంగా ఎదురు చూశాను. వరుణ్ ఏంచేస్తాడోనని ఉద్వేగం!

ఆ రోజు రొమాన్సిటీ మినీ థియేటరు దగ్గర వరుణ్ కనబడితే, కలా నిజమా అనుకున్నాను. అతడు తనే నాదగ్గరకొచ్చి పలకరించి, నా చేతికో టికెట్ అందించి, “ఇది నీ టికెట్. అంత సులువుగా దొరకలేదు. కొంచెం ఇన్‌ఫ్లుయన్సు ఉపయోగించాల్సి వచ్చింది” అన్నాడు.

“నేను రెండు టికెట్లిచ్చానుగా. మళ్లీ ఇదెందుకు?” అన్నాను ఆశ్చర్యంగా.

“నేనే సినిమా చూసినా పక్కన నా భార్య ఉండాలని నియమం పెట్టుకున్నాను. నిజానికి ఈ షార్ట్ ఫిలింమీద నాకు ఆసక్తి లేదు. నీకు మాటిచ్చానని వచ్చాను. హేలకి కూడా ఈ సినిమామీద అంత ఆసక్తి లేదు. నా మాట నిలబెట్టడం కోసం వచ్చింది. అందుకని నీకోసం మూడో టికెట్ తీసుకోవలసొచ్చింది” అన్నాడు వరుణ్.

నా కళ్లు హేలకోసం వెదికాయి. అది గమనించిన వరుణ్, “నెట్లో ఈ షార్ట్ ఫిల్మ్ రివ్యూ చదివింది హేల. ఫిలిం చూడ్డానికి మొహమాటంగా ఉందిట. అందుకని మొహం కనబడకుండా ముసుగులో ఉంది. ఇక్కడికి రాగానే థియేటర్లోకెళ్లి సీట్లో కూర్చుంది. నేను టికెట్ నీకివ్వడంకోసం ఇక్కడ ఆగాను” అన్నాడు వరుణ్.

“పుణ్యపురుషుడు ఒకేఒక్కణ్ణి చూపించు. నన్ను నేను మార్చుకుంటాను” అనే విక్రంలాంటివారికి సమాధానంలా కనిపించాడు వరుణ్. అప్రయత్నంగా అతడికి చేతులు జోడించాను.

ఆ తర్వాతేమయింది, నా వేట ఆగిందా, విక్రం మారాడా అన్నది– ఈ కథ చదివే విక్రం లు తమకు తామే తెలుసుకోగలరని స్వాభిప్రాయం...

eNTERNET
Business Systems, Inc

# నిదురించే తోటలోకి

డా. ఎమ్. సుగుణరావు

నాకు ఆశ్చర్యం కలిగించే విషయం నేను చేసిన ఈ పనిని కొంతమంది సాహసం అనడం! నిజంగా సాహసమా! నా ఆనందంకోసం, ఆత్మసంతృప్తి కోసం చేసింది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుకనా శ్రీమతి శ్రావణి కొండశిఖరంలా నిలబడింది. ఈ నిర్ణయానికి మూలం ఎక్కడపడింది? అమెరికన్ కాలనీలో అంటే అమెరికాలోని కాలనీకాదు. ఆంధ్రదేశంలోని ఒక నగరంలోని వీధి. ఆ వీధిలో ఉండేవి అమెరికా వెళ్ళిపోయిన సంతానం కోసం వేచి చూస్తూ రోజులు గడిపే తల్లితండ్రులు.

నేను ఈ ఊరొచ్చి పదిహేనురోజులయ్యింది. ఆ కాలనీలో క్లినిక్ ప్రారంభించి వారం రోజులయింది. వేరే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుడిగా పనిచేసి నా శ్రీమతి ఉద్యోగరీత్యా ఆ ఊరు వచ్చేసాను. నేను వచ్చేముందు ఆ కాలనీలో క్లినిక్ నడిపేది డాక్టర్ సాంబమూర్తిగారు. ఆయన అమెరికా వెళ్ళిపోయారు కొడుకుల దగ్గరకు. నన్ను ఆ క్లినిక్ చూడమనడంతో ఒప్పుకున్నాను. అరవయ్యేళ్ళు 'పైబడిన 'పేషంట్లతో వింతయిన అనుభవం. చెప్పిందే చెపుతారు. విసుగొస్తుంది. అయినా తప్పదు. వాళ్ళకు ఏ ట్రీట్మెంట్ ఇవ్వక్కరలేదు. వాళ్ళు చెప్పేది వింటే చాలు.

ప్రస్తుతం క్లినిక్ లో ఉన్నాను. సమయం సాయంత్రం ఆరయ్యింది. 'పేషంట్లతో బిజీగా ఉన్నాను. నా ఎదురుగా ఓ ముసలాయన. ఆయన చెప్పింది విని, ప్రిస్కిప్షన్ రాసి బయటకు పంపేసరికి ఫోన్ మోగింది.

"హలో...నేను ఫణికర్, బావున్నావా?!" అన్నాడు

"బావున్నాను. ఎక్కడున్నావ్?" అన్నాను.

"నేను బోర్డర్లో ఉన్నాను. జమ్ములో పోస్టింగ్. ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి." అన్నాడు.

"ఏంటి?" అన్నాను.

"మన సంగీతం మాస్టారు సదాశివంగారు నువ్వు క్లినిక్ పెట్టిన అమెరికన్ కాలనీలోనే ఉంటున్నారు. కొడుకులు, కూతుళ్ళు అంతా ఉండేది అమెరికాలోనే. పాపం ఈ మధ్యే మాస్టారుగారి భార్య చనిపోయిందట. ఇక మరీ ఒంటరితనం. తనను తాను పూర్తిగా మర్చిపోయారట. ఎవరినీ గుర్తు పట్టడంలేదుట. ఒకసారి వెళ్ళి చూసిరా." అన్నాడు.

“నేనూ విన్నాను. ఆయనను చూడ్డానికి వెళతాను. అయినా ఆయనను రోజూ చూస్తూనే ఉన్నాం. టీవీల్లో, పత్రికల్లో, ఆయన దగ్గర సంగీతం నేర్చుకున్న వాళ్ళంతా ఆయనను వేనోళ్ళ పొగుడుతూ ఆయనను గుర్తు చేసుకుంటున్నారు." అన్నాను.

“ఎంత గొప్ప సంగీత విద్వాంసుడైతే మాత్రం ఇపుడు ఆయన జీవితం చేదుగా మారింది." అన్నాడు ఫణికర్ నిర్లిప్తంగా.

“బాధపడకు. రేపే వెళ్ళి మాస్టారిని చూసొస్తాను. ఆ తర్వాత నీకు ఫోన్ చేస్తాను." అన్నాను.

పేషంట్లను చూడడంలో మునిగిపోయిన నాకు అరగంట తర్వాత తీరిక లభించింది. ఫ్లాస్క్ లో కాఫీ వంపుకుని తాగుతూ ఆలోచనలో పడ్డాను.

ఫణికర్ ను మొదటిసారిగా కలిసింది సదాశివంగారి సంగీతం క్లాసులో. అప్పుడు నా వయసు పధ్నాలుగేళ్ళు. తొమ్మిదో తరగతి చదువుతున్నాను. అప్పటికే నాకు భూతద్దాల కళ్ళజోడు. రాత్రిళ్ళు ఎక్కువసేపు చదివితే తలపోటు బాగా వచ్చేది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. ఎవరో సలహా ఇచ్చారు సంగీతం నేర్చుకోమని. అది ధ్యానంలా సాయపడుతుందన్నారు. అప్పుడే ఫణికర్ తో పరిచయం. తనకు గాయకుడిగా పేరు తెచ్చుకోవాలనే కోరిక ఉంది. అలా సదాశివంగారి క్లాసులో చేరాడు. ఇద్దరం స్నేహితులం అయ్యాము. తొమ్మిదో తరగతినుంచి ఇంటర్ వరకూ సదాశివంగారి సంగీతపు క్లాసులో గడిపినవన్నీ మధురక్షణాలే! ఆ ఇంట్లోకి అడుగుపెట్టగానే అన్నివైపుల నుంచి సంగీతమే వినిపించేది. గడపతాకితే గమకాలు పలికేవి. తలుపులు తాళం వేసేవి. మా సంగీత శిక్షణ సరళీస్వరాలతో మొదలై దాటుస్వరాలు, జంటస్వరాలు, అలంకారాలు, పిళ్ళారిగీతాలు, వర్ణనలు... ఆ తర్వాత కీర్తనలు.

ఇంటర్ తర్వాత మెడిసన్ లో సీటొచ్చి నేను, నేషనల్ డిఫెన్స్ అకాడమీలో సీటొచ్చి ఫణికర్, వేరే రాష్ట్రాలకు వెళ్ళిపోయాం. మా సంగీత సాధన అక్కడా మొదలయింది. నా మైగ్రేన్ తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది. మెడిసన్ చదువు ప్రశాంతంగా సాగడానికి సదాశివంగారు నేర్పిన సంగీతం చాలా ఉపయోగపడింది. ఎమ్. బి. బి. ఎస్. అయిన తర్వాత ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పోస్టింగ్ వచ్చింది. ఆ తర్వాత మేనత్తకూతురితో పెళ్ళి. తను లెక్చరర్. ఇద్దరివి వేర్వేరు ఊళ్ళల్లో ఉద్యోగాలు. పెళ్ళయి ఐదేళ్ళయినా జన్యుసంబంధమైన కారణాలవల్ల మాకు పిల్లలు కలగలేదు. ఇద్దరికీ సంగీతాభిరుచి ఉంది. తను బాగా పాడుతుంది. మాకు పిల్లలు లేని లోటు సంగీతం తీరుస్తోంది.

ఇలా నా జీవితంలో ప్రతీ దశలోనూ సంగీతమే వెన్నుదన్నుగా నిలుస్తోంది. దానికి ఆద్యుడైన సదాశివంగారూ నాలో ఒక భాగం అయిపోయారు.

పిల్లలులేరనీ, ఎంతకాలం ఇలా ఉంటారనీ బంధువులు, ఆత్మీయులు శతపోరడంతో బాబునో, పాపనో దత్తత తీసుకోడానికి నిర్ణయించాము. అయితే ఇద్దరం వేరు వేరు ఊళ్ళల్లో ఉండడంతో వీలుకాలేదు. ఇప్పుడు ఒకచోట కొచ్చాము. కనుక ఆ పని మొదలెట్టాలి అనుకున్నాను.

★★★★

తరువాతిరోజే ఆదివారం. సదాశివంగారి ఇంటికి బయలుదేరాము నేను, నా శ్రీమతి. శివాలయం కోనేటివీధి. రంగువెలసిన డాబాఇల్లు. ఆ చిరునామా మనసు పొరల్లో పదిలంగా ఉంది. ఇప్పుడు ఆ దృశ్యం మారింది. ఆ రంగు వెలసిన డాబాస్థానంలో నాలుగు ఫ్లోర్లున్న గ్రూప్ హౌసింగ్. అటువైపుగా

వెళుతున్న ఒక పెద్దాయనను అడిగాను. "సదాశివంగారి ఇల్లెక్కడా?!" అని. ఆయన నావంక ఆశ్చర్యంగా చూసి "మీరు ఈ ఊరికి కొత్తా?! కొడుకులు పాతిల్లు పడగొట్టించి ఈ ఇల్లు కట్టారు. అంతా అద్దెకిచ్చేసి రెండు గదులుంచారు ఈయనకోసం, తల్లిగారికోసం. ఆవిడపోయి ఆరునెలలయింది. పిల్లలంతా అమెరికాలో, ఈయనొక్కడే ఇక్కడ. ఈమధ్యనే మతిస్థిరం లేకుండా తిరగడంతో ఎవరో పనిపిల్లను పెట్టారు చూసుకోడానికి." అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

కారుదిగి లోపలకు నడిచాము. ఇరవయ్యేళ్ళ అమ్మాయి తలుపు తీసింది.

"మీరెవరు?" అంది.

"సదాశివంగారి దగ్గర సంగీతం నేర్చుకున్నాను." చెప్పాను.

"అయ్యగారికి బాగోలేదు. ఎవరినీ గుర్తు పట్టేదశలో లేరు..."అంది.

"ఒకసారిచూసి వెళిపోతాము" అన్నాను.

"సరే. రండి" అంటూ లోపలకు వెళ్ళింది.

ఆమెను అనుసరించాము. చిన్న గది. లైట్లు పలచగా వెలుగుతున్నాయి. చిందరవందరగా బట్టలు. గుప్పుమంటూ ముక్కు పగిలేలా వాసన. లోపల గదిలో నేలమీద బొమ్మలు ముందేసుకుని ఆడుకుంటున్న ఒకప్పటి సంగీతవిద్వాంసులు సదాశివం. పెరిగిన గెడ్డం, తైలసంస్కా లేని జుట్టు, మాసిన లాల్చీ, పైజమా.

నిత్యం రాగాలాపనలో, స్వరసంగమం లాంటి ఆ ఇంట్లో నిశ్శబ్ధం తాండవిస్తోంది.

"నమస్కారం మాస్టారూ!" అన్నాను. ఆయన తలెత్తలేదు. నన్ను గుర్తించే స్థితిలో లేరు.

ఎంతోమందికి శృతిబద్ధమైన సంగీతం నేర్పించిన సదాశివంగారి జీవనరాగం శృతి తప్పింది.

తెల్లటిలాల్చీ, 'పైజమాతో మందహాసం చిందే ముఖారవిందంతో నిత్యం రాగరంజితంగా వుండే ఆయనను ఆ స్థితిలో చూసిన నాకు కన్నీరు ఆగలేదు. ఇద్దరం వేగంగా ఆ ఇంట్లోంచి బయటకు వచ్చేసాము. కారులో కూర్చున్నా ఆయన దీనావస్థ కళ్ళముందు మెదులుతోంది. పిల్లలంతా అమెరికాలో ఉన్నారు. తోడుగా, నీడగా నిలిచే భార్యలేదు. ఆదరించే బంధువులు లేరు. అందుకనేమో ఆయన మతితప్పింది. వృద్ధాప్యంలో శాపగ్రస్తుడిని చేసిన అల్జీమర్స్. అందరినీ మర్చిపోయే మానసికస్థితి. ఇంకా ఖచ్చితమైన కారణం కనిపెట్టలేని వ్యాధి. మెదడు కణాలు కుంచించుకుపోయి పరిమాణం తగ్గిపోవడంవల్ల ఈ వ్యాధి కలుగుతుందని ఒక పరిశోధన. ఇంటికొచ్చినా ఆయన నా మనోఫలకం నుంచి చెరిగిపోలేదు.

★★★★

తరువాతి రోజు పేషంట్లను చూసి, మహిళాశిశుసంక్షేమ కార్యాలయానికి బయలుదేరాను. దత్తత స్వీకరణ గురించిన వివరాలు తెలుసుకుందామని. కారు పార్క్ చేసి లోపల కలిసిన అధికారిని అడిగాను. ఆయనో అప్లికేషన్ ఇచ్చారు.

"దీన్ని పూర్తి చేసి, మేం అడిగిన డాక్యుమెంట్లను జతచేసి, కట్టవలసిన ఫీజుతో ఆన్లైన్లో పేరు నమోదు చేసుకోవాలి. సంవత్సరం తర్వాత అనాథ శరణాలయంలో లాటరీపద్ధతి ద్వారా పిల్లలను దత్తతకోసం స్వీకరించవచ్చును." అన్నాడాయన.

"సంవత్సరమా?!" అంటూ నోరు వెళ్ళబెట్టాను.

"ఏమో ఇంకా ఎక్కువ పట్టవచ్చు." అంటూ ఆయన తను చదువుతున్న ఫైలులోకి తల దూర్చాడు.

ఆయన మాటలు షాక్ కలిగించాయి. "దత్తత వెనుక ఇంత తతంగమా!" అనుకుంటూ ఆ ఆఫీసులోంచి బయటకొచ్చి కారెక్కాను.

మనసులో ఏదో దిగులు. చిరకాలంగా పిల్లలకోసం తపన పడుతున్న శ్రావణికి ఇదిఆశనిపాతం!

మెల్లగా డ్రైవ్ చేస్తున్నాను. ఫోన్ మోగింది. అవతల లైన్లో ఫణికర్.

"బాగాలేదు సదాశివంగారి పరిస్థితి." అంటూ మొత్తం వివరించాను.

"అయ్యో...!" అంటూ నిట్టూర్చాడు. క్షణంవరకూ మౌనం. వెంటనే అన్నాడు.

"మీ దత్తత స్వీకారం ఎంతవరకూ వచ్చింది?"

"చాలా పెద్ద తతంగం. రెండు మూడు సంవత్సరాల సమయం పట్టేటట్టు వుంది." అన్నాను దిగులుగా.

"సరే. ముందు అప్లికేషన్ పెట్టు. నిరాశపడొద్దు." ఫోన్ పెట్టేసాడు.

కారు ముందుకు సాగుతోంది. శ్రావణి గురించి నా ఆలోచనలు. ఆమెకు తల్లి కావాలనే తపన. అది తీరే అవకాశంలేదు. అందుకోసం ఒక పాపనో, బాబునో దత్తత తీసుకోవాలని, ఆ కోరికా తీరేటట్లులేదు. ఆలోచనలు తెగడంలేదు. బుర్రవేడెక్కుతోంది.

ఒక కప్పు కాఫీ తాగితే బావుంటుంది. పక్కనే చిన్నకాఫీ బంకు. కారు పక్కకు తీసి ఆపాను. కాఫీ ఆర్డర్ ఇచ్చి ఆలోచిస్తూ నిలుచున్నాను. ఇంతలో మళ్ళీ ఫణికర్ నుంచి ఫోన్. ఫోన్ ఎత్తాను.

"ఒక విషయం. చాలాముఖ్యమైంది." అన్నాడు.

"సరే చెప్పు!" అన్నాను.

శిశు సంక్షేమశాఖ వారి ప్రమేయం లేకుండా ఒక బాబును దత్తత తీసుకునే అవకాశం ఉంది." అంటూ చెప్పడం మొదలెట్టాడు ఫణికర్.

ఆ మాటలు వినగానే నాలో చిన్న అలజడి, ఆలోచన్లో పడ్డాను.

ఫణికర్ సంభాషణ అయిపోయినా ఇంకా ట్రాన్స్ లోనే ఉన్నట్టనిపించింది. వెంటనే శ్రావణికి ఫోన్ చేసాను. ఫణికర్ చెప్పింది చెప్పాను. ఏ ఆలోచనా లేకుండా వెంటనే చెప్పింది.

"మీఇష్టం. నాకేమీ అభ్యంతరం లేదు."

ఆ మాటలతో కొండంత రిలీఫ్. మనసులో ఏదో సాంత్వన.

★★★★

తరువాతి రోజు -

"బాబును తీసుకువస్తున్నాను. చూసుకోడానికి ఒక ఆయానూ తీసుకువస్తున్నాను. బాబు కోసం రూమ్ రెడీ చెయ్యి." అంటూ ఆస్పత్రినుంచి శ్రావణికి ఫోన్ చేసాను.

"అలాగే..." అంది.

గంట తర్వాత బాబుతోనూ, ఆయాతోనూ ఇంటి దగ్గరకొచ్చాను.

శ్రావణి హారతి పళ్లెంతో ఎదురయ్యింది. ఆ తర్వాత ఆయా సాయంతో తలస్నానం చేయించింది. కొత్తబట్టలు తొడిగింది. అన్నం కలిపి తినిపించింది. అరగంటతర్వాత పనులన్నీ ముగించుకుని నేను చదువుకుంటున్న రూములోకి వచ్చి కూర్చుంది. చాలా అలసిపోయినట్టు కనిపించినా ఆమె ముఖంలో ఏదో సంతోషం.

"నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది. కన్నుల్లో నీరు తుడిచి, కమ్మటికల ఇచ్చింది." అంటూ పాటపాడి

"ఆ తర్వాత!" అంది నావంక చూసి నవ్వుతూ.

నాకు చాలా ఇష్టమైన శేషేంద్రశర్మ గారి గీతం గుర్తు చేసుకుంటూ–

"రమ్యంగా కుటీరాన రంగవల్లులల్లింది

దీనురాలి గూటిలోన దీపంగా వెలిగింది

శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి పాడింది

ఆకురాలు అడవికి ఒక ఆమని దయచేసింది"

అంతవరకే వచ్చు అన్నాను పాడడం ఆపి –

పాట గుర్తు చేసుకుంటూ ఆలోచనల్లో పడింది శ్రావణి.

"విఫలమైన కోర్కెలు వేలాడే గుమ్మంలో ఆశల

అడుగులు తడబడి అంతలో పోయాయి –

కొమ్మల్లో పక్షుల్లారా, గగనంలో మబ్బుల్లారా

నదితోసుకుపోతున్న నావను ఆపండి

రేవు, బావురుమంటోందని నావకు చెప్పండి" –

నాకు, శ్రావణికీ ఆశ్చర్యం. పాటపాడేది ఇద్దరమూ కాదు. లోపల గదిలోంచి పాట పాడుతున్నది బాబే! అదృష్టం కలిసొస్తే నడిచివచ్చే కొడుకు పుడతాదంటారు. మాకు పాటలు పాడే కొడుకు దొరికాడు. గతం మర్చిపోయినా, స్వరగతులు మర్చిపోని సదాశివంగారు పాడుతున్నారు రాగయుక్తంగా–

ఇద్దరం సంతోషంగా లోపల గదిలోకి పరిగెత్తాము. ఇంతలో బయట జీపు ఆగిన శబ్దం వినిపించింది. "సార్" అంటూ బయట బెల్ కొట్టిన చప్పుడు. గబగబా బయటకొచ్చాను. ఆగిన పోలీసువారి వాహనంలోంచి ముగ్గురు పోలీసులు దిగారు.

నాలో ఆశ్చర్యం... కొద్దిగా ఆందోళన. వారివంకే చూస్తూ ఉండిపోయాను.

"మీరేనా డాక్టర్ జగదీష్?" అన్నాడొక పోలీస్.

"ఔను." అన్నాను.

"డాక్టరై ఉండీ మీకిదేం పని సార్? మీమీద కిడ్నాప్ కేసు పెట్టారు. సదాశివం అనే వ్యక్తిని కిడ్నాప్ చేసారని, సెక్షన్ 360 క్రింద పదేళ్ళు శిక్ష పడుతుంది. కేసు పెట్టింది అమెరికాలో ఉన్న వారిపిల్లలు." అన్నాడు మరో పోలీసాయన నావంక కోపంగా చూసి–

వెంటనే ఆలోచనల్లో పడ్డాను. నాకిపుడు పూర్తిగా అర్థమయింది. నేను సదాశివంగారిని వారి ఇంట్లోంచి తీసుకొచ్చి నా సంరక్షణలో ఉంచుకోవడం ఒక సాహసమే అని చాలామంది ఎందుకన్నారో నాకిపుడు పూర్తిగా అవగతమయింది.

ఫణికర్ కూడా తను సరిహద్దులో శత్రుసైన్యంలో చేసే యుద్ధంలాంటిదే ఇదీ అన్నాడు. ఎప్పుడు ముగుస్తుందో తెలీదు...! ఔను తప్పదు. యుద్ధం మొదలెట్టిన తర్వాత మధ్యలో ఆపలేం కదా...ఏమైనా ఈ యుద్ధంలో పూర్తిగా పోరాడడానికే నిశ్చయించాను.

"ఇంతకీ మీరు కిడ్నాప్ చేసిన సదాశివం గారెక్కడ?" అన్నాడు అంతవరకూ నోరువిప్పని ఇంకో పోలీసు. లోపలగదివైపు చేయి చూపించి వారితో ముందుకు నడిచాను.

లోపల బెడ్రూములో కనిపించిన దృశ్యం చూసి పోలీసులు ఒక్క క్షణం ఆగిపోయారు. టాయిలెట్ కు వెళ్ళిన సదాశివంగారి డైపర్ తీసి శరీరాన్ని తుడుస్తోంది శ్రావణి. వెంటనే వచ్చిన ఆ ముగ్గురు పోలీసువారు ముక్కులకు జేబు రుమాళ్ళు అడ్డం పెట్టుకుని ఎంత వేగంతో లోపలకు వచ్చారో, అంతే వేగంతో బయటకు నడిచారు. నేనూ వారిని అనుసరించాను. పోలీసులు నావంక పరిశీలనగా చూసారు..రెండు చేతులూ జోడించారు. వారి ముఖాలు చూసిన నాకు ఆశ్చర్యం. చాలా ప్రశాంతంగా ఉన్నారు.

"సార్ మమ్మల్ని క్షమించండి. మీతో కోపంగా మాట్లాడాం. శిక్ష వెయ్యాల్సింది మీకు కాదు, ఫిర్యాదు చేసిన సదాశివంగారి సంతానానికి." అంటూ ముందుకు కదిలారు.

"ఆగండి. నమస్కారం చెయ్యాల్సింది నాకు కాదు, నా శ్రీమతి శ్రావణికి. ఆ అరవయ్యేళ్ళ పసివాడిని తన కన్నబిడ్డలా ఆదరిస్తున్నందుకు ఆ సెల్యూట్ శ్రావణికే." అన్నాను నా కళ్ళల్లోకి ఉబికివస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ –

పోలీసులు ముగ్గురూ ఒక్కసారిగా తమ బూట్లను దగ్గరగా చేర్చి లోపల గదిలో ఉన్న శ్రావణికి సెల్యూట్ చేసారు.

గదిలోంచి "నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది..."

పాట మొదలయ్యింది మళ్ళీ.

# SOMIREDDY LAW GROUP

## Our Services

Immigration
Litigation
Corporate Law
Criminal / Traffic
Personal Injury
Family Law
Wills, Trusts & Estates



www.somireddylaw.com

**New Jersey Office:**

5 Independence Way,
Suite 200, Princeton,
NJ 08540
Phone: +1 (703) 544-2200
Email: NJlegal@somireddaw.com

**Virginia Office:**

One Loudoun,
20745 Williamsport Pl, Suite 380 & 390,
Ashburn - VA 20147
Phone: +1 (703) 544-2200
Email: info@somireddylaw.com

Offshore Office Locations: Hyderabad, India




# Local Moving, Long Distance Moving, Auto Shipping or International Moving

## THE MOVERS.COM ADVANTAGE

Since 2001, we have seen the moving industry go through fundamental changes. This helped us perfect a platform for you to easily and securely request multiple quotes from vetted moving service providers. We also provide you with helpful guides and resources to take control of your move every step of the way.

## OUR MOVING SERVICES

Whether you're moving across the block or the globe, you will find the right services for your needs. Our network consists of local, long distance and international movers. We also offer services for any type of move, including auto transportation, small moves, truck rentals, storage, and moving labor.

## THE MOVERS.COM PHILOSOPHY

We help people move every day, so we know what a fair, hard-working, and professional mover is comprised of. Before a moving company joins our network, we check that they have fulfilled any state and federal regulatory compliances.



Vidya Garapati - CEO

**Call us for free Quotes**

**1-866-343-1243**